
శనివారం 14 జూన్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మొదలైంది..
మూడోయుద్ధం!
14

## 24 గంటల టైమ్ ఇస్తున్నా..!




- తల్లికి వందనంపై తప్పుడు ఆరోపణలు వెనక్కితీసుకోకుంటే తీవ్ర పరిణామాలు
- వైసీపీ మూకలకు మంత్రి లోకేష్ హెచ్చరిక
- రూ.2వేలు నా బ్యాంక్ ఖాతాల్లో పడినట్లు నిరూపించాలి
- లేదా తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలి
- లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు
- అసత్య ఆరోపణలు సహించేది లేదు
- తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.8,745 కోట్ల సాయం
- అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధం
- గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వ సాయం
- ఐదేళ్లలో రూ.16వేల కోట్లు అదనంగా తల్లుల ఖాతాల్లో జమ
- అందరి ఆమోదంతో విద్యారంగంలో అద్భుత సంస్కరణలు
- 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్ విధానం
- తల్లికి వందనం పథకంపై విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ వివరణ

3

# పదండి.. ప్రజల్లోకి!

- కూటమి విజయాలు, నెరవేర్చిన హామీలు వివరించండి
- జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణ
- ఎమ్మెల్యేలు రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలి
- రేపు లక్షచోట్ల యోగా డే సన్నాహక కార్యక్రమాల నిర్వహణ
- తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తి
- వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తాం
- ఒకే నెలలో రెండు సూపర్ 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నాం
- టీడీపీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

2





## అర్హులందరికీ 'తల్లికి వందనం' అందాలి

- ఆర్థికమంత్రి పయ్యావులతో మంత్రి లోకేష్ సమీక్ష
- పాల్గొన్న జీఎస్‌డబ్ల్యుఎస్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు

4

## 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,052 కోట్లు

- టెండర్లు పిలవడానికి సీఆర్డీఏ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 49వ సీఆర్డీఏ సమావేశం

2



పేర్ని నానీ.. నీ పాపం పండింది,

## ఇక వదిలేది లేదు



- ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలా?
- సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది
- తప్పు చేసినోడిని చట్టం వదిలిపెట్టదని హెచ్చరించిన మంత్రి కొల్లు రవీంద్ర

- వివరాలు 6 లో..

## అమ్మల ముఖాల్లో ఆనందం!



- ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ
- లక్షల కుటుంబాల్లో వెలిగిన ఆశల దీపం
- పిల్లల చదువుకు, భవిష్యత్‌కు భరోసా
- చంద్రన్నకు తల్లుల కృతజ్ఞతలు
- జగన్ రెడ్డి వెటకారాలకు చెంపపెట్టు

5

## నేతన్నలకు ఆర్థికంగా ఊతం



- వేతనాలు, ప్రొసెసింగ్ చార్జీలు పెంపు
- వేలాదిమందికి లబ్ధి
- చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట
- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత వెల్లడి

- వివరాలు 7 లో..

చైతన్యరథం

# పదండి.. ప్రజల్లోకి!

- కూటమి విజయాలు, నెరవేర్చిన హామీలు వివరించండి
- జూలైలో పార్టీ నేతలు, కార్యకర్తలకు నాయకత్వ శిక్షణ
- ఎమ్మెల్యేలు రోజూ పార్టీకి కొంత సమయం కేటాయించాలి
- రేపు లక్షచోట్ల యోగా డే సన్నాహక కార్యక్రమాల నిర్వహణ
- తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తి
- వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తాం
- ఒకే నెలలో రెండు సూపర్ 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నాం
- టీడీపీ శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): పార్టీ నేతలు ఈనెల 23 నుంచి ప్రజల్లోకి వెళ్లి... అమలు చేసిన ప్రతి హామీనీ వివరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎంపీలు, పార్టీ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలన విజయాలను, సూపర్-6 హామీలు దాదాపు అమలు చేశామనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. "అమలు చేసిన ప్రతి హామీని ప్రజలకు వివరించాలి. చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలం కాకూడదు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి. యోగాంధ్ర ప్రభుత్వ కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి. ఇప్పటివరకు 2 కోట్లమంది యోగాంధ్రలో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్కే బీచ్‌నుంచి భోగాపూరం వరకు అతిపెద్ద కార్యక్రమం నిర్వహించబోతున్నాం" అని సీఎం తెలిపారు. ఈనెల 16న సీఎం విశాఖకు వెళ్లనున్నారు. అక్కడ యోగాంధ్ర నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి. ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలి. మొదటి ఏడాది ఏంచేశామో చెప్పడంతోపాటు.. వైఫల్య పాలకుల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి. మనం ఏడాదిలో సాధించిన విజయాలు తట్టుకోలేకనే ప్రత్యర్థులు మహిళలను అవమానించడంతోపాటు దాడులకు దిగుతున్నారు. మహానాడు విజయవంతమైందని సేద తీరొద్దు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడేవారికి అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని కమిటీల్లో స్థానం కల్పించాలి. కుటుంబ సాధికార సారథిలో ఉంటేనే ఎవరికైనా పదవులు వస్తాయి. కార్యకర్తలు ఎప్పుడూ డైనమిక్‌గా ఉండాలి. జూలైనుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా ప్రతి రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి. ప్రజలతో నిత్యం కలుపుగోలుతనంతో మెలగాలి' అని సూచించారు.

'రాష్ట్రంలో పెద్దఎత్తున యోగాంధ్ర నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహిస్తున్నాం. అదే రోజున రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందితో నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 2.21 కోట్లమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడురోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తాం. యోగా జీవితంలో భాగం కావాలి. హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజంగా మారడానికే దీనికి శ్రీకారం చుట్టాం. ఇది మనందరి కార్యక్రమం. ఏపీని ప్రపంచ పటంలో పెట్టేందుకు చేపట్టిన ఉద్యమం. రేపు లక్షచోట్ల యోగా డే సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే యోగాలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం' అని చంద్రబాబు వివరించారు.

'ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశాం. అన్న మాట ప్రకారం ఎంతమంది ఉన్నా పథకం వర్తింపజేస్తామని చెప్పి చేస్తున్నాం. నిన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో నిర్వహించాల్సిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అహ్మదాబాద్‌లో విమానం కూలడంతో రద్దు చేశాం. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఆర్థికంగా ఇబ్బందులున్నా ముఖ్య పథకాలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. 67.27 లక్షలమంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకానికి విడుదల చేశాం. తల్లుల అకౌంట్లో రూ.13 వేలు, పాఠశాలల అభివృద్ధికి రూ.2 వేలు కేటాయిస్తున్నాం. పాఠశాలలు తెరిచేలోపే పథకం అమలు చేస్తామని చెప్పి చేశాం. ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలున్న తల్లులు 14,55,322 మంది, ముగ్గరు బిడ్డలున్న తల్లులు 2,10,684 మంది, నలుగురు బిడ్డలున్న తల్లుల 20,053 మంది ఉన్నారు. గత ప్రభుత్వం 42 లక్షల మందికే పథకాన్ని అమలు చేసింది. ఆ ప్రభుత్వంకంటే మన ప్రభుత్వం 25 లక్షలమందికి అదనంగా ఇస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు, మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747 కోట్లు. వాళ్లకంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లు ఒక పథకానికి ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. నలుగురు పిల్లలుంటే రూ.13 వేల చొప్పున రూ.52 వేలు వారి అకౌంట్లోకి వెళ్తున్నాయి. అయినా బుద్ధి, జ్ఞానం లేకుండా వైఫల్య పాలకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు కూడా మార్చకుండా మెరుగ్గా ఇస్తున్నా బుదరజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు' అంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు సరఫరా చేశాం. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఈనెల 20న పథకాన్ని ప్రారంభిస్తున్నా'మని సీఎం చంద్రబాబు శ్రేణులకు వివరించారు. ఏడాది పాలన పూర్తైన సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబుకు నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

### 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు

# రూ.1,052 కోట్లు

- టెండర్లు పిలవడానికి సీఆర్డీఏ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 49వ సీఆర్డీఏ సమావేశం



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవలిలోని నివాసంలో సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం జరిగింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1,052 కోట్లతో టెండర్లు పిలవడానికి ఆమోదించింది. సమావేశం వివరాలను పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవేకు కలిపేందుకు రూ.682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో లక్నోలో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాలిడ్ వేస్ట్ ప్లాంట్లు ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## బెలూం గుహలకు జీఎస్ఐ గుర్తింపు

**- పర్యాటక మంత్రి దుర్గేష్ హర్షం**



అమరావతి (చైతన్యరథం): భౌగోళిక వారసత్వ జాబితాలో ప్రఖ్యాత బెలూం గుహలకు గుర్తింపు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలోని బెలూం గుహలకు జీఎస్ఐ ప్రత్యేక గుర్తింపునివ్వడం సంతోషకరమన్నారు. బెలూం గుహలను పురాతన సంస్కృతీ నిలయాలుగా అభివర్ణించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటనతో పర్యాటకంగా ఈ గుహలకు మరింత ప్రాచుర్యం లభిస్తుందన్నారు. బెలూం గుహలు మరింత అభివృద్ధికి నోచుకోనున్నాయన్నారు. దేశ పర్యాటక ప్రదేశాల్లో రాష్ట్రంలోని బెలూం గుహలకు స్థానం దక్కుతుందన్నారు. ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు ప్రసిద్ధి చెందాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా మరింత ప్రచారం కల్పిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు.

చైతన్యరథం

# తల్లికి వందనంపై తప్పుడు ఆరోపణలు..

## వెనక్కితీసుకోకుంటే తీవ్ర పరిణామాలు

- వైసీపీ మూకలకు మంత్రి లోకేష్ హెచ్చరిక
- 24 గంటల టైమ్ ఇస్తున్నా
- రూ.2వేలు నా బ్యాంక్ ఖాతాల్లో పడినట్లు నిరూపించాలి
- లేదా తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పాలి
- లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు
- అసత్య ఆరోపణలు సహించేది లేదు
- తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విదార్థులకు రూ.8,745 కోట్ల సాయం
- అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధం
- గత ప్రభుత్వం కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వ సాయం
- ఐదేళ్లలో రూ.16వేల కోట్లు అదనంగా తల్లుల ఖాతాల్లో జమ
- అందరి ఆమోదంతో విద్యారంగంలో అద్భుత సంస్కరణలు
- 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్ విధానం
- తల్లికి వందనం పథకంపై విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ వివరణ



ఉండవల్లి (చైతన్యరథం): తల్లికి వందనం పథకం కింద ఎంతమంది అర్హులు ఉంటే అందరికీ సాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తల్లికి వందనం పథకంపై ఉండవల్లి నివాసంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. బాబు సూపర్ సిక్స్‌లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ పథకం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేశాం. ఇందులో భాగంగా ఒకటో తరగతి, ఇంటర్ మొదటి ఏడాది పిల్లలు చేరిన తర్వాత వారి తల్లుల అకౌంట్లలో కూడా నిధులు జమచేస్తాం. తల్లి లేని పిల్లలు ఉంటే వారి తండ్రి/గార్డియన్ ఖాతాల్లో ఈ నిధులు జమచేస్తాం. అనాథాశ్రమాల విషయంలో రీవాలిడేట్ చేసుకుని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు చేసి వారి ఖాతాల్లో నేరుగా నిధులు జమచేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### సహించేది లేదు..

ప్రతిపక్ష పార్టీ నాపైన తీవ్ర ఆరోపణలు చేసింది. తల్లికి వందనంలో రూ. 13 వేలు మాత్రమే ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయని వైసీపీ ఆరోపించింది. వాళ్లు అధికారికంగా ట్వీట్ పెట్టారు. వాళ్లకు నేను 24 గంటల సమయమిస్తున్నా. రూ.2 వేలు నా బ్యాంక్ అకౌంట్‌కు వచినట్లు నిరూపించండి. లేదా ఆ ప్రకటన ఉపసంహరించుకోండి. లేనిపక్షంలో చాలా తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. దీనిపై చట్టపరంగా ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాను. వైసీపీ అనేది ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేసేందుకు ప్రయత్నిస్తుంది. 2019 ఎన్నికల ముందు సొంత బాబాయిని వారే చంపి, నింద మాత్రం మా నాయకుడు చంద్రబాబుపై వేశారు. మేం ఆనాడు సమర్థంగా తిప్పికొట్టలేకపోయాం కనుకనే ప్రజలు నమ్మారు. కానీ ఇప్పుడు చూడండి.. జగన్ చెల్లెళ్లే ఏం జరిగిందనే వాస్తవాలు చెబుతున్నారు. చాలా అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ దుష్ప్రచార మూకల్ని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

### అర్హులు ఎంతమంది ఉన్నా..

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే చాలా స్పష్టంగా చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు, ఎలా చేస్తామనేది తెలియజేశారు. ప్రజలందరినీ నేను కోరేది ఒక్కటే.. అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తల్లికి వందనం నిధులు ఖాతాల్లో జమచేసే ప్రక్రియ ఇంకా జరుగుతోంది. ఇకటి రెండు రోజుల్లో నిధులు అందరి ఖాతాల్లో జమ అవుతాయి. సోమవారం నుంచి తల్లుల ఖాతాల్లో నిధులు జమకాని పక్షంలో ఈ నెల 26 వరకు సమయం ఇస్తున్నాం. మనమిత్ర వాట్సాప్ ద్వారా, జీఎస్‌డబ్ల్యూఎస్‌కి వెళ్లి మా దగ్గర ఉన్న డేటాలో పొరపాట్లు ఏమైనా ఉంటే తెలియజేస్తే సరిదిద్దుకుని అర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### 30 లక్షల మంది బీసీ సోదరులకు..

రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు, ఇంటర్ రెండో ఏడాది పిల్లలను చూస్తే సుమారు 30 లక్షల మంది బీసీ సోదరులకు తల్లికి వందనం వర్తించింది. 12 లక్షల మంది ఎస్సీ సోదరులకు, 4.26 లక్షల మంది ఎస్టీ సోదరులకు, సుమారుగా 66వేల మంది మైనార్టీ సోదరులకు, 8.5 లక్షల మంది ఈబీసీ సోదరులకు తల్లికి వందనం అందించాం.

ఒక్కరే సంతానం ఉన్న 18.55 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ఇప్పటికే రూ.13వేల రూపాయలు కూటమి ప్రభుత్వం జమచేసింది. ఇద్దరు పిల్లలు ఉన్న 14.55 లక్షల మంది తల్లులకు రూ.26వేలు అందించింది. ఇందులో సుమారుగా 29.10 లక్షల మంది పిల్లలు కవర్ అవుతారు. ముగ్గురు పిల్లలు ఉన్న 2.10 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.39వేలు జమచేశాం. ఇందులో 6.32 లక్షల మంది పిల్లలు కవర్ అయ్యారని మంత్రి లోకేష్ వివరించారు.

### వైసీపీ హయాంలో 42 లక్షల మందికే అమ్మఒడి

గత ప్రభుత్వం చేపట్టిన అమ్మఒడి కార్యక్రమంలో తొలుత ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి ఇస్తామన్నారు. కానీ ఇవ్వకుండా కేవలం 42 లక్షల మంది పిల్లలకే ఆనాడు అమ్మఒడి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మాత్రం తల్లికి వందనం కార్యక్రమం కింద 67,27,000 మంది పిల్లలకు నిధులు జమచేసింది. గతంలో ఏడాదికి రూ.5,540 కోట్ల రూపాయలు అమ్మఒడి కార్యక్రమానికి ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.8,745 కోట్లు తల్లుల ఖాతాల్లో నిధులు జమచేసింది. అంటే సుమారుగా రూ.3,205 కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వం అందజేస్తోంది. ఐదు సంవత్సరాల్లో రూ.16వేల కోట్ల రూపాయలు అదనంగా తల్లుల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం నిధులు జమచేయబోతోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### మనమిత్ర వాట్సాప్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గ్రీవెన్స్ నమోదుకు అవకాశం

ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది పిల్లలకు మేం ఇస్తాం. అర్హులు ఎంతమంది ఉన్నా ఈ పథకం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక మంత్రితో కూడా కూర్చొని నేను సమీక్షించాను. ఎక్కడైనా చిన్న, చిన్న లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించాం. 2 శాతం మందికి వాళ్ల బ్యాంకు ఖాతాలు యాక్టివ్‌గా లేకపోవడంతో నిధులు తిరిగి ప్రభుత్వానికి వచ్చాయి. ఆ తల్లులందరినీ ఆయా అకౌంట్లను యాక్టివ్ చేసుకోవాలని చెప్పాం. వారి ఫోన్లకు ఎస్ఎమ్ఎస్ కూడా వెళుతుంది. వారు ఖాతాలు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా వాళ్ల అకౌంట్‌లో జమవుతాయి. సమస్యలేవైనా ఉంటే మనమిత్ర ద్వారా కూడా గ్రీవెన్స్ నమోదు చేయడానికి ఆస్కారం ఉంటుంది. గ్రామ, వార్డు సచివాలయానికైనా వెళ్లొచ్చు. ఇంట్లోనే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమస్య తెలపవచ్చునని మంత్రి లోకేష్ వివరించారు.

### మొదటిరోజే 80శాతం మంది పిల్లలకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత

ప్రభుత్వ విద్యలో తల్లికి వందనం అనేది ఒక భాగం. ఒక్కసారి ఫీల్డ్‌లో చూస్తే 80శాతం మంది పిల్లలకు మొదటి రోజే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ కిట్లు అందజేశాం. మొదటి రోజే పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, షూస్, సాక్స్ అందజేశాం. గతంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. మేం అందించాం. మిగిలిన 20శాతం కూడా ఈ నెల 20వ తేదీలోగా అందిస్తాం. గతంలో ఇంటర్ విద్యార్థులకు స్కూల్ కిట్ తీసేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఏప్రిల్ మాసంలోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరిన వారికి స్కూల్ కిట్ అందజేశాం. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, మేము అందరం చర్చించి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఇందులో భాగంగానే శుక్రవారం నుంచి మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం వాడకం మొదలుపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.

### 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్

మూడోది చాలా కీలకమైన సంస్కరణ తీసుకువచ్చాం. అది వన్ క్లాస్, వన్ టీచర్ విధానం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1,200 పాఠశాలల్లోనే వన్ క్లాస్, వన్ టీచర్ పరిస్థితి ఉంది. ఈ రోజు మేం గర్వంగా చెబుతున్నాం 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్, వన్ టీచర్ విధానాన్ని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది. అంటే దాదాపు 8 రెట్లు పెంచాం. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది మా నినాదం. అప్పుడే లెర్నిగ్ అవుట్‌కమ్స్ బాగా వస్తాయి. అలాంటి పాఠశాలల సంఖ్యను 1,200 నుంచి 9,600 పాఠశాలలకు తీసుకువచ్చాం. నాలుగో కీలక సంస్కరణ.. బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా ఆర్థికమంత్రి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ నేడు ఉచిత కరెంట్ అందిస్తున్నాం. డబ్బులు ఇవ్వడమే కాదు.. పిల్లలు బాగా చదివించే బాధ్యత కూడా తీసుకున్నాం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో తీసుకోని విధంగా గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ నిర్ణయం మేం తీసుకున్నాం. ఇది చెప్పడం చాలా తేలిక. కానీ సంస్కరణలు తీసుకురావాలి, మొత్తం వ్యవస్థనే సెట్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

### 16వ తేదీ నాటికి టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి

ఇప్పుడు టీచర్ల ట్రాన్స్‌ఫర్లు కూడా జరుగుతున్నాయి. నేను ఆన్‌లైన్ మెకానిజం పెట్టాలనుకున్నా. ఉపాధ్యాయులు మాన్యువల్ విధానం పెట్టాలని కోరారు. ఎమ్మెల్సీలు అందరితో చర్చించిన తర్వాత మాన్యువల్ విధానానికి మేం అంగీకరించాం. దీనివల్ల ఆలస్యమైంది. లేదంటే నా లక్ష్యం ఏమిటంటే.. పిల్లలు మొదటిరోజు స్కూల్‌కు వెళ్లినప్పుడు ఆ సంవత్సరం ఉన్న టీచర్లు మొదటిరోజే తరగతికి రావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. కానీ ఇది సాధించలేకపోయాం. దానివల్ల నేను చాలా బాధపడుతున్నా. అధికారులు అహర్నిశలు కష్టపడుతున్నారు. సోమవారం నాటికి టీచర్ల బదిలీలన్నీ పూర్తిచేసి మొత్తం వ్యవస్థను స్టెబిలైజ్ చేస్తాం. పదో తరగతి ఫలితాలు, ఇంటర్ ఫలితాల విషయంలో మార్పు చేశాం. దానికంటే మరింత మేలుగా చేయాలనే లక్ష్యంతో మొత్తం విద్యాశాఖ అహర్నిశలు కష్టపడుతోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులను కోరుతున్నా

ప్రజలందరికీ ఒకటే చెబుతున్నా.. గతంలో ప్రభుత్వ పాఠశాలల గురించి నాకు తెలుసు. కరెక్ట్‌గా డేటా లేదు. ఎంతమంది పిల్లలు చదువుతున్నారో తెలియని పరిస్థితి. అడుగడుగునా ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. అలాకాకుండా అందరి ఆమోదంతో అద్భుత సంస్కరణలు తీసుకువచ్చాం. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్చాలని తల్లిదండ్రులందరినీ కోరుతున్నా. వాళ్లను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత

- (మిగతా వివరాలు 4లో)

# అర్హులందరికీ 'తల్లికి వందనం' అందాలి

- ఆర్థికమంత్రి పయ్యావులతో మంత్రి లోకేష్ సమీక్ష
- పాల్గొన్న జీఎస్‌డబ్ల్యూఎస్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు



ఉండవల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా గురువారం నుంచి ప్రారంభించిన బాబు సూపర్ సిక్స్ హామీ తల్లికి వందనం పథకం అమలు జరుగుతున్న తీరుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ, జీఎస్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ అయ్యాయో వివరాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆర్బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారి నుంచి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్‌లు పంపి అప్రమత్తం చేయాలని, వారు ఖాతాలు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా అకౌంట్‌లో జమచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడతో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, కమిషనర్ శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనంపై తప్పుడు ఆరోపణలు..

### వెనక్కితీసుకోకుంటే తీవ్ర పరిణామాలు



(3వ పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. మనం ఇతర రాష్ట్రాల్లో ఎడ్యుకేషన్ మోడల్స్ గురించి మాట్లాడాం.ఏడాది సమయం ఇవ్వండి..ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అంటే ఏమిటో చూపిస్తా. మొత్తం డిపార్ట్‌మెంట్ కమిటెడ్‌గా పని చేస్తున్నాం. మీరు పాఠ్యపుస్తకాలు చూడండి. నేను ఏదైతే శాసనసభ సాక్షిగా చెప్పా నో వాటిని అమలుచేశాం. రాజకీయ నాయకుల ఫొటోలు లేవు.పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించేందుకు కృషిచేశాం. సీరి యస్‌గా ఆలోచించి సంస్కరణలు తీసుకు వచ్చాం. అందుకే ప్రజలందరినీ కోరుతు న్నా.. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

**గతంలో పనిచేసిన విద్యాశాఖ మంత్రికి బేసిక్స్ తెలియవు**

యూడైస్ డేటా గురించి మాట్లాడుతున్నారు. గతంలో పనిచేసిన విద్యశాఖ మంత్రికి కనీసం బేసిక్స్ తెలియవు. యూడైస్‌లో ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలు కూడా ఉంటారు. తల్లికి వందనం పథకం వారికి వర్తించదు. గత ప్రభుత్వం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) చూపించేందుకు 18 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వారిని తీసుకువచ్చి ఏకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్లుగా ఎన్‌రోల్ చేయించింది. పక్క రాష్ట్రంలో చదువుతున్న పిల్లలను తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్రంలో చదువుతున్నట్లుగా చూపించింది. నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. విద్యార్థులను డ్రాప్‌బాక్స్‌లో పెట్టారు. మొత్తం పరిశీలిస్తే దొంగ లెక్కలు ఉన్నాయని తేలింది. ఒక విద్యాశాఖ మంత్రిగా ఎంతమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారో తెలుసుకునేందుకు నాకు వంద రోజులు పట్టింది. గతంలో విద్యాశాఖను ఏ విధంగా నడిపించారో నాకు తెలియదు. ఏదో నెంబర్లు ఉన్నాయంటే.. వారెందుకు అమ్మఒడి ఇవ్వలేదు? అర్హులు ఎంతమంది ఉన్నారో వారందరికీ ఇచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మొత్తం లిస్ట్ జీఎస్‌డబ్ల్యూఎస్‌లో పెడతాం. సాయం అందకపోతే ఎందుకు రాలేదో మనమిత్రకు వెళ్లి తెలుసుకోవచ్చు. సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

**విద్యార్థులను సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది**

గతంలో విద్యశాఖ మంత్రిగా పనిచేసిన వారికి డిక్షనరీలో ఏముందో తెలియదు. వాళ్ల డిక్షనరీలో దేవుడంటే ఏముంది, కూటమి ప్రభుత్వ డిక్షనరీలో దేవుడంటే ఏముందో అసెంబ్లీలో చదివి చెప్పాం. మేం బాగా లోతుగా వెళ్తున్నాం. పిల్లలను సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత మాపైన ఉంది. ఆధ్యాత్మిక ప్రవచనకారుడు చాగంటి కోటేశ్వరరావుని నైతిక విలువల సలహాదారుగా పెట్టుకున్నాం. విలువలపై ఆయన ఏ కంటెంట్ అయితే తయారుచేశారో అది పిల్లలకు ప్రింట్ చేసి ఇస్తున్నాం. మేం చాలెంజ్‌గా తీసుకుని పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

**గతంలో ఉన్న నిబంధనలే..**

తల్లికి వందనం పథకంలో గత ప్రభుత్వం పెట్టిన నిబంధనలనే ఫాలో అయ్యాం. మమల్ని ప్రశ్నించే హక్కు వారికి ఎక్కడుంది? డీఎస్సీ ఆపేందుకు 24 కేసులు వేశారు. ప్రమాణాలు పెంచితే పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని నేను బలంగా నమ్ముతున్నా. మా ఉపాధ్యాయులపై నాకు విశ్వాసం ఉంది. తల్లికి వందనం అమలుపై ఫీడ్ బ్యాక్ చాలా అద్భుతంగా ఉందని, ఉదయం నుంచి నాకు వేల స్క్రీన్‌షాట్లు, వీడియోలు కూడా పెడుతున్నారు. వారంతా చాలా సంతోషంగా ఉన్నారని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రం అండ

- పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదలపై ఛైర్మన్‌కు నివేదిస్తాం
- రాజ్యసభ స్టడీ కమిటీ ఛైర్మన్ ఎం తంబిదురై హామీ



తిరుపతి (చైతన్య రథం): వివిధ రంగాలకు సంబంధించిన ప్రభుత్వ హామీలను నియోజకవర్గాలవారీగా అధ్యయనం చేసి, పెండింగ్ అంశాలపరిష్కారానికి చర్యలు చేపడతామని రాజ్యసభ అధ్యయన కమిటీ ఛైర్మన్ ఎం.తంబిదురై పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతి తాజ్ హోటల్లో జాతీయ రహదారులు, పర్యాటకం, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, గనులు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర విభాగాలకు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం సమీక్ష నిర్వహించింది. అనంతరం బృందానికి నాయకత్వం వహించిన తంబిదురై మాట్లాడుతూ.. 'ప్రభుత్వ హామీలపై అధ్యయనానికి రాజ్యసభ ఏర్పాటు చేసిన కమిటీ ఇది. భారత ఉప రాష్ట్రపతి దీనికి ఛైర్మన్‌గా ఉంటారు. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల విడుదల, నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై రాజ్యసభలో సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతారని, సరైన సమాధానమిచ్చేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటిఅమలును సమీక్షించేందుకు రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం ఏర్పాటైందని వివరించారు. ఈ కమిటీ పలు రాష్ట్రాలను సందర్శించి ప్రభుత్వ కార్యక్రమాలను సమీక్షిస్తుందని, అందులో భాగంగాలో ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించినట్టు చెప్పారు. ఏపీ స్టేట్‌కు సంబంధించి పలు అంశాలపై రాష్ట్ర, కేంద్ర అధికారులతో చర్చించామని, సమావేశం ఫలప్రదమైందన్నారు. ఏపీకి రావాల్సిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు.. వాటికి సంబంధించి సమస్యలను రాజ్యసభ ఛైర్మన్‌కు నివేదించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తంబిదురై పేర్కొన్నారు. విభజిత ఆంధ్రకు రావాల్సిన నిధుల విడుదలకు, ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర రంగాల అభివృద్ధికి సహరించేందుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. ఏపీ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమంటూ.. మరింత పురోగతి సాధించేందుకు కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అందులో భాగంగా ఏపీలో నిర్మితమవుతోన్న పలు ప్రాజెక్టులను సమీక్షించామని తంబిదురై వెల్లడించారు. కొన్ని అటవీ ప్రాంతాల్లో జాతీయ రహదారులు విస్తరణకు అనుమతులు రావడం కష్టమని తన పరిశీలనలో అర్థమైందని చెబుతూనే.. మిగిలిన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయన్నారు. పెద్దఎత్తున శాటిలైట్ రహదారులు వస్తున్నాయని, అందులో ముంబయి నుండి చెన్నైకి ఏపీ మీదుగా ఒక రహదారి వెళ్తోందని వివరిస్తూ.. అది ఏపీ అభివృద్ధికి ఉపకరిస్తుందన్నారు. ఈ జాతీయ రహదారుల వలన కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి చెందుతుందని అంటూ.. ఏపీకి రావలసిన నిధులు, పూర్తికావల్సిన ప్రాజెక్టులు, వాటికి సంబంధించి సమస్యల వివరాలను రాజ్యసభ ఛైర్మన్‌కు నివేదించి.. పరిష్కార దిశగా చర్యలు చేపడతామని తంబిదురై వెల్లడించారు. ఏపీ పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తిరుమల శ్రీవారి దర్శనభాగ్యం కలగడంపై ఆనందం వ్యక్తం చేశారు. తొలుత అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తంబిదురై సారథ్యంలో వచ్చిన అధ్యయన బృందంలో బీరేంద్ర ప్రసాద్ బైశ్య, నీరజ్ డాంగి, బాబుభాయ్ జెసంగ్‌బాయి దేశాయ్, ఆర్ గిరిరాజన్, మొహమ్మద్ నదిముల్ హక్, మేధా విశ్రామ్ కులకర్ణి, ఆదిత్య ప్రసాద్, శ్రీమతి దర్శన్ సింగ్, లహర్ సింగ్ సిరోయా, జిగ్నేష్ సోలంకి ఉన్నారు. సమీక్షలో తిరుపతి జెసి శుభం బన్సల్, జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, కెనరా బ్యాంక్ ఎండి కె సత్యనారాయణరాజు, సీజీఎం అలోక్ అగర్వాల్, సర్కిల్ హెడ్ పాండురంగ మితాంతయ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండి అశోక్ చంద్ర, సీజీఎం సునీల్ కుమార్ చుగ్ పలువురు డీజీఎంలు అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్

అమరావతి(చైతన్యరథం): డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తూ.. 8 మంది వైద్య నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈమేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కింది పేర్లను ఆమోదించారు.

1. డా.జి.సుబ్బారావు, ఎంఎస్(జనరల్ సర్జరీ), ప్రభుత్వ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్, గుంటూరు
2. డా.ఎం.విష్ణు మహేష్ బాబు, అనస్థీషియా మాజీ ప్రొఫెసర్, రంగరాయ మెడికల్ కాలేజీ, కాకినాడ
3. డా.కె.మాధవి, గైనకాలజీ ప్రొఫెసర్, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి
4. డాక్టర్ సూరపనేని సురేష్ బాబు, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, విజయవాడ
5. డా.ఎం.జైచంద్రనాయుడు, రేడియాలజీ ప్రొఫెసర్, మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విజయనగరం
6. డా.చాపర సుధాకర్, శిశువైద్యుడు, ఆమదాలవలస
7. డా.టి.డి.వరుణ్ కుమార్ రెడ్డి, ఎండి, (జనరల్ మెడిసిన్), ప్రొద్దుటూరు
8. డా.వై.సాయి కిషోర్, పిల్లల వైద్య నిపుణుడు, విజయవాడ

వీరితో పాటు కార్యనిర్వాహక మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులుగా వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, వైద్య విద్య డైరెక్టర్, ఆయుష్ విభాగం డైరెక్టర్ ఉంటారు

చైతన్యరథం

# అమ్మల ముఖాల్లో - ఆనందం!





- ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ
- లక్షల కుటుంబాల్లో వెలిగిన ఆశల దీపం
- పిల్లల చదువుకు, భవిష్యత్‌కు భరోసా
- చంద్రన్నకు తల్లుల కృతజ్ఞతలు
- జగన్ రెడ్డి వెటకారాలకు చెంపపెట్టు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ప్రధాన హామీ తల్లికి వందనం అమల్లోకి రావటంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఖాతాల్లో డబ్బులు పడ్డట్లుగా ఫోన్‌లో మెసేజ్ టింగ్‌మనగానే తల్లుల తన్మయం తారాస్థాయికి చేరింది. దా దా తల్లి ఇటురా.. నీకు పదహైదు వేలు, నీకు పదహైదు వేలు.. అందాయా తల్లీ..అంటూ ఇన్నాళ్లూ వెటకారంగా మాట్లాడిన జగన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు చెప్పుతో కొట్టినట్లు.. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా గురువారం నుంచి 'తల్లికి వందనం' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమల్లోకి తెచ్చారు. శుక్రవారం నుంచీ తల్లుల ఖాతాల్లో డబ్బుల జమ మొదలయింది. రాష్ట్రంలో 67,27,164 మంది విద్యార్థుల చదువుల కోసం వారి తల్లుల ఖాతాల్లో రూ.13,000 చొప్పున నగదు జమ అవుతోంది. అమ్మఒడి పేరుతో ఇద్దరు పిల్లలు చదువుకోవడానికి ఏడాదికి రూ.15,000 ఇస్తామని చెప్పి ఆ తర్వాత ఒక్కరికే పరిమితం చేసి మోసం చేసిన జగన్‌రెడ్డికి చెంపపెట్టులా ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం నిధులను కూటమి ప్రభుత్వం జమచేస్తోంది. ప్రస్తుతం రెండో తరగతి నుంచి పదో తరగతి పిల్లలకు.. ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు తల్లుల ఖాతాల్లో నగదు జమవుతోంది. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి ఏడాదిలో పిల్లలు చేరిన తర్వాత వారి తల్లుల అకౌంట్లలో కూడా నిధులు జమచేస్తారు.

జగన్ జమానాలో అమ్మఒడి పథకం కేవలం 42 లక్షల మందికే ఇచ్చారు. నేడు రాష్ట్రంలో స్కూలుకు వెళ్లే పిల్లలు ఇంటికి ఒక్కరే ఉన్న మహిళలు 18.55 లక్షల మంది. ఇద్దరు ఉన్న మహిళలు 14.55 లక్షలు. ముగ్గు రు ఉన్న వారు 2.1 లక్షలు. నలుగురు ఉన్న వారు 20 వేల మంది. అంటే 17 లక్షలకు పైగా కుటుంబాలకి వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కంటే రెట్టింపు లేదా మూడు రెట్లు డబ్బు ఇస్తోంది కూటమి ప్రభుత్వం. ఆ 17 లక్షల కుటుంబాలు కాకుండా మరో 18 లక్షల కుటుంబాలకి గత ప్రభుత్వంతో సమానంగా ఇస్తోంది.


నలుగురు పిల్లలు ఉన్న ఒక అమ్మకు తల్లికి వందనం కింద చంద్రన్న రూ.52 వేలు పంపించాడు. జగన్ రెడ్డి 5 ఏళ్ళలో వేసిన డబ్బు, చంద్రబాబు ఒక్క ఏడాదిలో వేసారు.. మా కుటుంబానికి ఒక్కసారిగా రూ.52 వేలు వచ్చాయని ఆమె ఆనందంతో తబ్బిబ్బవుతోంది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఓ కుటుంబానికి తల్లికి వందనం పథకం కింద 52 వేల రూపాయలను ప్రభుత్వం వారి ఖాతాలో వేసింది. ఈ ఆనందాన్ని పంచుకుంటూ.. సదరు కుటుంబం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. గతంలో వైసీపీ హయాంలో తమకు ఒక్క చిన్నారికి మాత్రమే అమ్మ ఒడి పడిందని.. ఇప్పుడు నలుగురికి తల్లికి వందనం అందిందని ఆ కుటుంబం పేర్కొంది. చెప్పిన మాటకు కట్టుబడి చంద్రబాబు చేసిన సాయంతో తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటామన్నారు. ఇదే విధంగా ముగ్గురు పిల్లలున్న తల్లుల ఖాతాలో రూ.39వేలు జమయ్యాయి. ఇద్దరు పిల్లలుంటే రూ.26 వేలు, ఒక్కరే ఉంటే రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ కావటంతో ఫోన్‌లకు వచ్చిన మెసేజ్‌లు చూసు కుని వారు మురిసిపోతున్నారు.

నగదు జమయిందని ఫోన్‌కు సందేశం వచ్చిన ప్పుడు లక్షలాది తల్లులు దీనిని తమ బిడ్డ చదువులకు, భవిష్యత్తుకు తొలి అడుగుగా భావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతా పూర్వకంగా మనసులోనే నమస్కరించుకుంటున్నారు. కొందరైతే చంద్రబాబు చిత్రపటానికి బహిరంగంగానే మొక్కుతున్నారు. ఇది లక్షలాది కుటుంబాల్లో ఆశల దీపం వెలిగించిన మహత్తర పథకం.

లక్షలాది తల్లుల ఆనందాన్ని చూసి కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న జగన్ రెడ్డి ఈ పథకం గురించి అప్పుడే దుష్ప్రచారం ప్రారంభించారు. ఈ పథకంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయంటూ జగన్, వైసీపీ మూకలు తప్పుడు ఆరోపణలు ప్రారంభించారు. వారందరికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గట్టి హెచ్చరిక చేశారు. 24 గంటలు సమయం ఇస్తున్నా.. ఆరోపణలు నిరూపించండి..లేదా వాటిని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పండి.. లేదంటే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండండి.. అని లోకేష్ వార్నింగ్ ఇచ్చారు.

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పింఛను రూ. 1000 పెంచడానికి దఫదఫాలుగా పెంచుతూ ఐదేళ్ల సమయం తీసుకున్నాడు. దాని గురించి ఆయన చాలా గొప్పగా చెప్పుకుంటారు. కానీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా ఒకేసారి రూ.1000 పెంచి రూ.4,000 పింఛన్ అందించారు. అప్పుడే జగన్‌రెడ్డికి చంద్రబాబు అనుభవం, సమర్థత గురించి అవగాహన వచ్చి ఉండాలి. కానీ తాము వదిలి వెళ్లిన అప్పుల భారంతో కుంగిపోతున్న కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయలేదనే ధైర్యంతో అవహేళనగా మాట్లాడిన జగన్, ఆయన బ్యాచ్‌కి చంద్రబాబు నాయుడు చెప్పుతో కొట్టినట్లు బుద్ధి చెప్పారు.

అభివృద్ధి, శాంతి భద్రతలు  లేకుండా కేవలం బటన్ నొక్కడం ఒక్కటే తెలిసిన జగన్ రెడ్డి ఎక్కడా... రాజధాని అమరావతి, పోలవరం, ఇతర అభివృద్ధి ప్రాజెక్టలను పరుగులు తీయిస్తూ సంక్షేమ పథకాల్లో ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న చంద్రబాబు ఎక్కడా? నక్కకూ..నాగలోకానికి ఉన్న తేడా స్పష్టంగా కనిపిస్తోంది.













# పేర్ని నానీ.. నీ పాపం పండింది,

# ఇక వదిలేది లేదు

- ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని నేడు పిచ్చి ప్రేలాపనలా?
- 2023లో బదిలీ అయిన తహశీల్దార్ 2024లో పట్టాలెలా ఇచ్చారు?
- పేదలపై ప్రేముంటే 6400 టిడ్కో ఇళ్లు ఎందుకు పాడుబెట్టావ్.?
- సీఆర్‌జెడ్ భూముల్లో పట్టాలివ్వడాన్ని కోర్టులే తప్పుబట్టాయి
- 2006లో బందరు పోర్టుని అమ్మేసేందుకు ప్రయత్నించిన నీచుడు పేర్ని నాని
- సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది
- తప్పు చేసినోడిని చట్టం వదిలిపెట్టదని హెచ్చరించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): అరాచకాలు, అకృత్యాలకు పాల్పడి.. కేసుల భయంతో వణుకుతున్న వైసీపీ నేత పేర్ని నానికి మతి భ్రమించినట్లుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. పేర్ని నాని విచిత్ర వైఖరిపై ధ్వజమెత్తారు. అరెస్టు భయంతో పిచ్చిపిచ్చి ప్రేలాపనలు పేలుతున్నాడని విమర్శించారు. అరాచకాలకు పాల్పడి, ప్రజల్ని మభ్యబెట్టి బతికిన ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారు. ఐదేళ్లు ప్రజల్ని పీక్కుతిని.. నేడు బుద్ధిమంతుడిలా మాట్లాడటం సిగ్గుచేటు. తప్పు చేసి దాన్ని కప్పిపెట్టుకోవడానికి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్నికల్లో వారసుడిని గెలిపించుకోవాలనే తాపత్రయంతో చేయరాని తప్పులు చేశారు. పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాలకు దొంగ పట్టాలు సృష్టించి తహశీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి రాయిస్తుంటే మేం పట్టుకున్నాం. జేసీకి అడ్డంగా దొరికిపోయారు. మేమంతా వెళ్లడంతో వైసీపీ నాయకులు ఆ పట్టాల కట్టలు పట్టుకుని పారిపోయారు. తప్పు చేయకుంటే పారిపోవాల్సిన అవసరం ఏంటి? రహదారి భూమిలో పట్టాలిస్తే తప్పేంటని ప్రశ్నించడానికి సిగ్గుండాలి. ఖాళీ స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నవారికి పట్టాలివ్వడానికి ఎవరూ వ్యతిరేకం కాదు. కానీ, ఉద్దేశ్యపూర్వకంగా లబ్ధిపొందడం కోసం దొంగపట్టాలిస్తే వాటిపై విచారణ చేయిస్తుంటే వణికిపోతున్నాడు. తండ్రీకొడుకులిద్దరూ పారిపోయారు. తహశీల్దార్ సునీల్ జూన్ 2023నే బాపులపాడు మండలానికి బదిలీపై వెళ్తే.. 2024 మార్చిలో ఆయన సంతకంతో పట్టాలు సృష్టించారు. ఏడాది క్రితమే వెళ్లిపోయిన వ్యక్తి ఎన్నికల కోడ్ వచ్చే నాటికి ఇక్కడే ఉన్నాడని బుకాయించేందుకు ప్రయత్నించడానికి సిగ్గుండాలి. ఇలాంటి అక్రమాలకు పాల్పడినందునే ప్రజలు దారుణంగా ఓడించారు. ఎన్నికల సమయంలో తహశీల్దార్ సునీల్ అనపర్తిలో ఎన్నికల డ్యూటీలో ఉంటే బందరులో ఉన్నారని చెప్పడం పేర్నినాని అబద్ధాలకు పరాకాష్ట అని మంత్రి రవీంద్ర దుయ్యబట్టారు.

## తప్పు చేయలేదని చెప్పే ధైర్యం ఉందా..

పేదల బియ్యాన్ని పందికొక్కులా పేర్ని బొక్కి తినడం వాస్తవం కాదా? పేర్నికి చెందిన గోదాములో 8000 బియ్యం బస్తాలు మాయమవ్వడం వాస్తవం కాదా? గోదాము ఎవరి పేరుతో ఉంటే వారిని విచారిస్తారని తెలియదా? నిజంగా భార్యపై అంత ప్రేమ ఉంటే పేదల బియ్యాన్ని దొంగతనంగా అమ్ముకునేవాడివి కాదు. గోదాము నుండి కాకినాడ వరకు వెళ్లిన ప్రతి లారీ వివరాలు రికార్డెడ్‌గా ఉన్నాగానీ బుకాయించేందుకు ప్రయత్నిస్తున్నారు. పేపర్లో వార్త రాగానే కోర్టుకు వెళ్లావు. పేపర్లో వార్త రాగానే కోర్టుకు రావడమేంటని అక్కడ గడ్డి పెడితే వెనక్కి వచ్చావు. అయినా సిగ్గురాలేదా? ప్రెస్ మీట్ పెట్టి అడ్డగోలుగా వాగితే హీరో అయిపోతానని భావిస్తున్నావేమో.. రాష్ట్ర ప్రజలందరూ నిన్ను బఫూన్‌లా చూస్తున్నారని తెలుసుకో. ఇలాంటిడోని గెలిపించుకున్నామా అని బందరు ప్రజలు ఈసడించుకుంటున్నారు. రూ.1.70కోట్లు చెల్లించానని చెబుతున్నావంటే తప్పు చేసినట్లే కదా? ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులా? పేదల సొమ్ము దొబ్బితిన్న వారికి ప్రజాక్షేత్రంలో ఉండే అర్హత ఉందా? ఇప్పటి వరకు చూసీ చూడనట్లు వదిలేశాం. ఇకపై వదిలే ప్రశక్తే లేదని పేర్ని నాని గుర్తుంచుకోవాలి. ఎక్కడో జరిగిన కేసుల గురించి మాట్లాడే పేర్ని నానికి.. తాను తప్పు చేయలేదని చెప్పే ధైర్యం ఉందా అని మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు.

## పట్టాల గురించి మాట్లాడే అర్హత లేదు

పేదల ఇళ్లపై నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే.. 6400 టిడ్కో ఇళ్లు పేదలకు ఎందుకు పంచలేదు.? శాంక్షన్ లెటర్ ఇచ్చినవారికి కూడా ఇళ్లు పంచక పోవడం పేర్ని నాని దుర్మార్గానికి నిదర్శనం. కపటనాటకాలు చెప్పడం తప్ప ప్రజల గురించి ఏ కోశానా ప్రేమ లేదు. ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి కమీషన్లు దండుకున్నారు. కర అగ్రహారం వద్ద భూసేకరణ పేరుతో డబ్బులు దండుకున్నారు. శ్మశానం భూములు,పోరంబోకు భూములు సహా అన్ని భూముల్లో కూడా ఎకరాకు సగటున రూ.10లక్షల చొప్పున కమీషన్ వసూలు చేసుకున్నారు. మెడికల్ కాలేజీ కోసం భూ కొనుగోలులో రూ.8కోట్ల అక్రమాలు జరిగాయని కాగ్ నివేదికలో పేర్కొంది. అక్రమాలన్నీ బయటపడతుండడంతో అరెస్టుచేయండి అంటూ సానుభూతి డ్రామాకు తెరలేపారు. గిలకలదిండి భూములపై కోర్టులో కేసులువేశారంటున్న పేర్నినానిని ప్రశ్నిస్తున్నా. పేదలకు భూములు కొనుగోలు చేసి అందించండి. అంతేగానీ సీఆర్జెడ్ పరిధిలో భూములిస్తే వారికి పట్టాలు రావని తెలిసీ ఇవ్వడం మోసం చేయడం కాదా? అవి సీఆర్జెడ్ భూములని కోర్టు పేర్కొనడం, కలెక్టర్ కూడా అవి సీఆర్జెడ్ భూములని నిర్ధారించడం నిజం కాదా? బందరు కోట వద్ద గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటికీ పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితి ప్రజలకు రాకూడదని చెప్పడం తప్పా? కమీషన్లు దండుకోవడం కోసం ప్రజలతో ఆటలాడతామంటే చూస్తూ ఊరుకోం. కుమ్మరిగూడెంలో ప్రజలందరినీ మోసంచేసి ఉద్ధరించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. ఐదో వార్డు స్ట్రీట్ ఫీల్డ్‌లో లేని సర్వే నెంబర్లు సృష్టించి పట్టాలిచ్చారు. వాటి గురించి ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ఎదురుదాడి చేస్తున్నారు. స్ట్రీట్ ఫీల్డ్‌లో ఎవరికైనా పట్టాలొస్తాయా? బెరకా మందిర్, కొండపల్లి భవనాలపై కక్ష సాధించడమే లక్ష్యంగా కొట్టించేశావ్. లేని సర్వే నెంబర్లతో పట్టాలిచ్చి ప్రజల్ని మోసం చేసినోళ్లకు పట్టాల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని మంత్రి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బందరు పోర్టు పూర్తి చేసి చూపిస్తాం

బందరు పోర్టును తానే తెచ్చానంటున్న పేర్ని నానిని సూటిగా ప్రశ్నిస్తున్నా.. 2006లో బందరు పోర్టుని అమ్మకానికి పెట్టింది నీవు కాదా? పోర్టును గోగినేని వారికి అమ్మేందుకు నాకేం అభ్యంతరం లేదని సంతకాలు పెట్టడం నిజం కాదా? బందరు ప్రజలంతా పోరాడి తిరిగి సాధించుకున్నాం. 2006లో మా ఉద్యమ ఫలితంగానే పోర్టు ఇక్కడ నిలిచింది. పోర్టు తేకుంటే ముక్కు నేలకు రాస్తానని మాట మార్చావు. 2014లో కూటమి అధికారంలోకి వచ్చాక ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ పర్చేజింగ్ ద్వారా ఎకరాకు రూ.25 లక్షల నుండి రూ.40లక్షలు చెల్లించి భూములు సేకరించాం. ముడా ఆధ్వర్యంలో పనులు చేస్తుంటే.. భూములివ్వొద్దని జగన్‌రెడ్డితో ధర్నాలుచేయించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తట్ట మట్టి కూడా బందరు పోర్టులో తీయకుండా నాశనం చేస్తే.. కూటమి అధికారంలోకి రాగానే మళ్లీపనులు మొదలుపెట్టాం. ఎంపీ బాలశౌరి ఆధ్వర్యంలో కేంద్రం నుండి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణం తీసుకొచ్చి పనులుప్రారంభించి పూర్తిచేస్తున్నాం. గత ఏడాది కాలంగా పనుల్ని పరుగులు పెట్టించాం. 2026 జూన్ నాటికి పనులు పూర్తి చేస్తామని మాటిచ్చాం. పూర్తి చేసి చూపిస్తాం. బందరులో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కడుపుమంటతో విమర్శలకు తెరలేపారని మంత్రి రవీంద్ర మండిపడ్డారు.

అధికారుల్ని బెదిరించేలా పేర్ని నాని మాట్లాడడం హేయం. జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులపై నిందలేయడం ద్వారా ఏం చెప్పాలనుకుంటున్నారు? పేర్ని నాని అరాచకాలను చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అసత్య ఆరోపణలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం. బియ్యం అక్రమాలపై విచారించాలని కోర్టు ఆదేశిస్తే.. విచారణకు పిలిచిన పోలీసు అధికారులను తప్పుబడతారా? చట్టప్రకారం నడచుకుంటున్నాం కాబట్టే ఇంత అరాచకాలకు పాల్పడి కూడా మీరు రోడ్లపై ప్రశాంతంగా తిరుగుతున్నారు. మీలా మేము చట్టాన్ని అతిక్రమిస్తే మీ పరిస్థితి ఊహించుకోవడం కూడా కష్టమేనని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

## అభివృద్ధి చేస్తుంటే బురదజల్లుతారా

గత ఐదేళ్లు బందరు అభివృద్ధిని పట్టించుకోవడం మానేస్తే.. కూటమి అధికారంలోకి రాగానే గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించాం. మున్సిపాలిటీకి నిధులు తీసుకొచ్చాం. బందరుని దశాబ్దాలుగా వేధిస్తున్న చెత్త సమస్యకు శాశ్వ పరిష్కారం చూపించాం. మురుగు నీటి నుండి బందరును కాపాడుతున్నాం. ఇన్ని రకాలైన అభివృద్ధి పనులు చేస్తుంటే.. చూసి ఓర్వలేకపోవడానికి సిగ్గుపడాలి. మున్సిపాలిటీకి రూ.40 కోట్లు ఇచ్చేందుకు బ్యాంకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. తీర్మానం చేయనీయకుండా అడ్డుకుంటున్నది, బడ్జెట్ ఆమోదానికి కూడా అడ్డంకులు సృష్టిస్తున్నది వైసీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. మీ పాపాలన్నీ శాపాలు కాబోతున్నాయి. రాబోయే కాలంలో మున్సిపాలిటీని వైసీపీ నుండి విముక్తి చేస్తామని మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు.

ఐదేళ్లు ఇసుకను పందికొక్కుల్లా దోచుకున్న మీరు.. నేడు పారదర్శకంగా రీచులు కేటాయిస్తే ఇసుకలో ఏదో జరిగిపోతోందని ఆరోపించడానికి సిగ్గుండాలి. గతంలో ఇసుక ఎంతుంది? ఇప్పుడు ఎంతుందో పేర్ని నాని సమాధానం చెప్పాలి. ముడా భూముల్లో ఎక్కడ ఎవరు ఎంత తవ్వారో సాంకేతిక ఆధారాలు తెప్పిస్తా. చర్చకు సిద్ధమా. బందరులో డ్రైనేజీలపై ఆక్రమణలు తొలగిస్తుంటే.. ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. మురుగు కాల్వల్లో కనీస చెత్త కూడా తొలగించని పేర్ని.. ఇప్పుడు అక్కడేదో జరిగిపోయిందని ఆరోపించడానికి సిగ్గుపడాలి. బందరుని ఏ విధంగా అభివృద్ధి చేయాలా అని మేము తాపత్రయపడుతుంటే.. బురద వేయాలను కోవడం పేర్ని నాని విజ్ఞతకే దిలేస్తున్నాం. డిగ్రీలు చదువుకున్న యువతకు ఉద్యోగాల్లేక కూలి పనులు చేసుకునేలా మీరు తయారు చేస్తే.. వారికి లక్షల రూపాయల వేతనాల ఉద్యోగాలొచ్చేలా మేము ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

## మసులా బీచ్ ఫెస్టివల్‌పై విమర్శలా

దేశంలో ఎక్కడా లేని విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. అక్కడేముందని వెకిలి మాటలు మాట్లాడటం వారి నీచ బుద్ధికి నిదర్శనం. పర్యాటకంగా, క్రీడాపరంగా ఆ ప్రాంతానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాం. గతంలో కోట్ల వ్యయంతో పనులు చేస్తే.. మీరు గాలికి వదిలేశారు. మేముబందరుకి పూర్వవైభవం కల్పించేలా ఏర్పాట్లు చేస్తుంటే.. ఎందుకంత కడుపు మంట? బందరులో జరిగిన మంచి కార్యక్రమాన్ని కూడా మెచ్చుకోలేని కుటిల మనస్తత్వానికి పేర్ని నాని వ్యాఖ్యలు నిదర్శనం. ఎవరు ఏమన్నా గానీ, బందరు పోర్టుని పూర్తి చేస్తాం. మచిలీపట్నం టూరిజం కేంద్రంగా మంగినపూడి బీచ్‌ను తీర్చిదిద్దుతాం. 7000ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుచేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుస్తాం. ఎంఎస్ఎంఈ పథకం ద్వారా యువతకు శిక్షణ అందించేలా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ప్రతి మూడు నెలలకు ఒక సారి జాబ్ మేళా నిర్వహిస్తాం. ఎంఎస్ఎంఈలకు ముందుకు వచ్చే యువతకు ప్రోత్సహిస్తాం. సుందర నగరంగా మచిలీ పట్నాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి రవీంద్ర ఉద్ఘాటించారు.

## వెంటాడుతున్న పాపాలు

చేసిన పాపాలు వెంటాడుతుండడంతోనే పేర్ని నాని నిద్రల్లేని రాత్రులు గడుపుతున్నాడు. దొంగపట్టాలు, బియ్యం దొంగతనం వంటి పాపాలు పేర్ని నానిని వదలవు. బినామీల పేర్లతో, అత్తమామల పేరుతో, అనుయాయుల పేరుతో భూములు బదలాయించుకున్నారు. ఎక్కడ ఎంత దోచుకున్నావో ప్రతి లెక్కాబయటకు రాబోతోంది. బందరు ప్రతిష్టను ప్రపంచ పటంపై చూపించడమే నా ముందున్న తక్షణ కర్తవ్యం. బందరు పోర్టు పూర్తిచేయడం, ఇన్లాండ్ వాటర్ వేస్ ద్వారా అమరావతికి అనుసంధానించడం, మెడికల్ కాలేజీ సహా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మా కష్టమే. అధికారంలో ఉన్నంత కాలం దోచుకోవడం తప్ప పేర్ని నాని నియోజకవర్గానికి గానీ, జిల్లాకు గానీ చేసిందేమీ లేదు. ఇంత వయసొచ్చినా ఇంకా నిందారోపణలు చేసి తప్పించుకుంటామంటే కాలం వదిలి పెట్టదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# నేతన్నలకు ఆర్థికంగా ఊతం

- వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంపు
- వేలాదిమందికి లబ్ధి
- చేనేతల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట
- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత వెల్లడి




అమరావతి (చైతన్యరథం): వేలాది మంది నేతన్నలకు లబ్ధి చేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బీసీ,ఈడబ్ల్యుఎస్ సంక్షేమం, చేనేత, టెక్స్ టైల్స్‌శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచామన్నారు. ఆప్కో కు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు (పీహెచ్‌డబ్ల్యూసీఎస్) కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు, ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20%), బెడ్‌షీట్ నేత మజూరీ రూ.83 నుంచి రూ.100లకు (20%), టవల్ నేత మజూరీ రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచామని మంత్రి తెలిపారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు. ఈ విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీల పెంపుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా నేతన్నల సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.

## నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యత

దేశంలోను, రాష్ట్రంలోను గ్రామీణ ఉపాధిలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకు ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలుదారుల సమావేశాలు ఏర్పాటు చేశామని, ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించామని ఆమె తెలిపారు. అదే విధంగా ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామన్నారు. ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274మంది నేతన్నలకు పింఛన్ అందజేస్తున్నామన్నారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మర మగ్గాలకు 500 యూనిట్లు,చేతి మగ్గాలకు 200యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. గృహ నిర్మాణపథకం కింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా అందజేస్తున్నట్లు మంత్రి సవిత చెప్పారు.

## చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు

రాష్ట్రంలోని నేత కార్మికులతోపాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఐడీ-ఏపీ) సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని ఆమె తెలిపారు. ఆప్కో, లేపాక్షి పనితీరు మరింత మెరుగుపరచడానికి విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్)తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఆప్కో, లేపాక్షిలో జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, లాభాల బాటలో పయనించేలా చేయడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం అన్నారు. పబ్లిక్-ప్రైవేటు- పార్టనర్ షిప్ (పీపీపీ మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాల్లో లేపాక్షి షోరూమ్‌లను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి సవిత తెలిపారు.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ చేనేత జౌళి శాఖలను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు, ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. విద్యుత్ మగ్గాలు, పలు కంపెనీలు రావడం వల్ల రాష్ట్రంలోని నేత కార్మికులు, హస్తకళాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆ దిశలో నేతకార్మికుల కష్టానికి తగ్గట్టుగా వారికి ఆదాయం ఉండాలనే లక్ష్యంతో వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంచేందుకు రాష్ట్ర స్థాయి కమిటీని నియమించి, ఆ కమిటీ సూచనలు మేరకు తగు చర్యలు తీసుకున్నామన్నారు.

ఆప్కో, లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మాట్లాడుతూ ఐఐఎమ్, ఎన్ఐడీ-ఏపీతో తమ సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఆప్కో నష్టాల నియంత్రణ, ఉత్తమ ఆర్థిక నిర్వహణపై ఐఐఎమ్ అధ్యయనం చేస్తుందని తెలిపారు. పీపీ విధానంలో లేపాక్షి షోరూమ్‌ల విస్తరణపై కూడా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఆప్కో కి 93, 19 లేపాక్షి కి 19 షోరూమ్లు ఉన్నాయన్నారు. ఒక సంస్థ ఉత్పత్తులు మరో సంస్థ షోరూముల్లో అందుబాటులో ఉండే విధంగా కూడా ఒప్పందం చేసుకున్నామని ఆయన తెలిపారు.

## హజ్ యాత్రికుల తిరుగు ప్రయాణం ప్రారంభం

- హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో దిగిన 49 మంది తొలి బృందం
- ప్రభుత్వ ఏర్పాట్లపై సంతృప్తి
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు తమ ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని తిరుగు ప్రయాణాల రాక ప్రారంభమైందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ



శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్రం నుండి వెళ్లిన 1618 హజ్ యాత్రికులలో తొలివిడతగా శుక్రవారం 49 మంది యాత్రికులు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు సురక్షితంగా చేరుకున్నట్లు తెలిపారు. హజ్ యాత్రికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణ బృందాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. హజ్ యాత్ర లో పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్‌స్పెక్టర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, హాజీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారని ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ తెలిపారు. కాగా హజ్ యాత్రకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు హైదరాబాదుకు చేరుకున్న తొలి బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిమ్స్‌లో మరిన్ని వైద్యసేవలు అందించాలి

### - కేంద్ర ఉన్నతాధికారులకు ఎంపీ బాలశౌరి వినతి

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని మచిలీపట్నం ఎంపీ, మంగళగిరి ఎయిమ్స్ పాలక మండలి సభ్యుడు వల్లభనేని బాలశౌరి కోరారు. ఢిల్లీలో కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ పుణ్య శ్రీవాత్సవ, జాయింట్ సెక్రటరీ అంకితా మిశ్రా బుందేలాతో ఆయన సమావేశమై మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. ఈ ఎయిమ్స్ ఆసుపత్రిలో 25 లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మంది రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పేరుగాంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే అవసరమైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రికి ప్రతి రోజూ తరలివచ్చే రోగుల సంఖ్య గణనీయంగా



పెరుగుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

క్యాన్సర్ బాధితులను ఆదుకునేందుకు క్యాన్సర్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కోవిడ్ సమయంలో తాత్కాలిక క్రిటికల్ కేర్ బ్లాక్ ను ఏర్పాటు చేసి, రోగులకు వైద్య సేవలు అందించారని, అదేవిధంగా శాశ్వతంగా ఒక క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయాలని కోరారు. రోగులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు ఎయిమ్స్‌లో మాత్రమే పొందగలుగుతారని, ప్రతి ఒక్కరూ మాస్టర్ హెల్త్ చెకప్ చేయించుకునే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని ఎంపీ బాలశౌరి కోరారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ఆరోపణలు సత్య దూరం

- అసత్య ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు
- టీటీడీ స్పష్టీకరణ

తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి ఆరోపణలను టీటీడీ తీవ్రంగా ఖండించింది. ఆ ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేసింది. ఈ నెల 8న స్వామివారి లడ్డూ ప్రసాదం తినేటప్పుడు నోటిలో గాయమైందని సదరు వ్యక్తి ఆరోపించారు. వెంటనే స్పందించిన టీటీడీ, సదరు వ్యక్తిని అంబులెన్సు ద్వారా తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించింది. అనంతరం స్విమ్స్ ఆసుపత్రిలో కూడా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షల్లో ఆ వ్యక్తి ప్రసాదం తినేటప్పుడు తన నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుక కింద భాగంలో కేవలం చిన్నపాటి గాయం అయినట్లు తేలింది. అయినప్పటికీ, టీటీడీ వద్ద నష్ట పరిహారం పొందాలనే దురుద్దేశంతో సదరు వ్యక్తి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు టీటీడీ గుర్తించింది. ప్రజలను గందరగోళపరిచేలా ఇలాంటి దురుద్దేశపూరిత చర్యకు పాల్పడిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ స్పష్టం చేసింది.

## ప్రతీ సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం

●శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ...



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్దఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని గత కొద్ది నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్దఎత్తున వినతులు అందుతున్నాయని, రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సుపరిపాలనతో ప్రగతి బాట : తోట సీతారామలక్ష్మీ




భీమవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా భీమవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మి కేకుకోశారు. ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు రాక్షస పాలనను అంతమొందించి కూటమికి పట్టం కట్టిన రోజు ఇదన్నారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారని.. వారి అకృత్యాలకు అన్నివర్గాల ప్రజలు బలయ్యారన్నారు. ప్రస్తుత పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని. ప్రజలంతా భద్రంగా, సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, నాయకులు మెరగాని నారాయణమ్మ, యిందుకూరి రామలింగరాజు, పొత్తూరి బాపిరాజు, మామిడిశెట్టి ప్రసాద్, నాగిడి తాతాజీ, ముత్యాలరావు, జంపన ధనరాజ్, చెల్లబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అతిది గజపతి



విజయనగరం (చైతన్యరథం): ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ప్రజాదర్బార్‌లో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి పలు ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని చెప్పారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ వద్దకు తీసుకువస్తే పరిష్కారం కోసం తన వంతు బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు.

# వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు చొరవ... పాడి పరిశ్రమకు వెన్నుదన్ను

●రాయితీపై పశుదాణా పథకం పునరుద్ధరణ... పాలవెల్లువతో పాడి రైతులకు ఆదాయం

●వ్యవసాయ అనుబంధ రంగాలకు మేలు... ఆదాయం పెంచేలా ప్రభుత్వం చర్యలు

●శ్రీకాకుళంలో 5 వేల బస్తాల పైనే దాణా... పంపిణీని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు




శ్రీకాకుళం(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి పాడిపరిశ్రమ జీవనోపాధి కల్పిస్తోంది. పాడి రైతు లను ప్రోత్సహించాలని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తం గా వ్యవసాయ ఆధారిత రంగాల్లో ఉపాధి పొందుతున్న వారికి ప్రయోజనం చేకూరుతుంది. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి అచ్చెన్నాయుడు అన్నదాతలకు, పాడిరైతులకు మేలు చేకూరేలా సంస్కరణలు తీసుకువస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం నినాదంతో సుపరి పాలన అందిస్తుంది. వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు పాడి ఉత్పత్తి రంగాన్ని కూటమి ప్రభు త్వం వృద్ధిలోకి తీసుకువస్తుంది. గడచిన ఐదేళ్లు అమూల్ డెయిరీ పేరుతో ఒప్పందాలు అమలు చేస్తున్నామని నమ్మించి రైతాంగాన్ని వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది. ఫలితంగా సహకార రంగంలో ఉన్న పాల ఉత్పత్తి సంఘాలు సైతం రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేని స్థితిలోకి చేరాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాడి ఉత్పత్తి రంగానికి మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటూ రైతాం గానికి వెన్నుదన్నుగా ఉంటున్నారు.

### శ్రీకాకుళం నుంచే పంపిణీ ప్రారంభం

గడచిన ఏడాది కాలంలో పాల ఉత్పత్తి పెంచడానికి అనువైన పరి స్థితిని తీసుకువచ్చి గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేసేందుకు తన వంతు కృషి చేశారు. అందులో భాగంగా గత ప్రభుత్వం నిలిపివేసిన దాణా సబ్సిడీ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరు ద్ధరించింది. సీఎం చంద్రబాబు ఇటీవల శ్రీకాకుళం జిల్లా పర్య టనలో భాగంగా బుడగట్లపాలెం సభలో పాడి రైతులకు రాయితీపై పశువుల దాణా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కు సమీకృత పశు దాణా సుమారు 5 వేల బస్తాలు సిద్ధం చేశారు. ఒక్కో బస్తా 50 కిలోలు ఉంటుంది. 50 శాతం రాయితీపై వాటిని సరఫరా చేస్తున్నారు. కిలో ధర రూ.22.20 కాగా రాయితీ పోను రూ.11.10 రైతు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికీ 250 మెట్రిక్ టన్నుల దాణా జిల్లాలో నిల్వ చేశారు. తొలి విడత వచ్చిన దాణా రైతులకు పంపిణీ పూర్తయిన తర్వాత రెండో విడత తీసుకొచ్చేందుకు సిద్ధ చేస్తున్నారు.

### పశుసంవర్ధక కార్యాలయాల్లో దాణా

శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 30 మండలాల్లో 4.56 లక్షల ఆవు లు, 40,477 గేదెలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. రైతులు తెల్లరేషన్ కార్డు కలిగి ఉండి పశువులు పెంచుతుంటే నేరుగా రైతులు పశుసంవర్ధక శాఖ కార్యాలయాల నుంచి దాణాను 50 శాతం రాయితీతో కొనుగోలు చేసుకోవచ్చు. అందుకు తగ్గట్టు జిల్లా వ్యాప్తంగా తొలుత పశుసంవర్ధక శాఖ కార్యాలయాల్లో నిల్వ లను ఉంచి రైతులకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వెల్లడించా రు. ఈ రాయితీ పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు వివిధ కంపెనీలతో మాట్లాడి నాణ్యమైన దాణా సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు. దీంతో పాల ఉత్పత్తి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## విద్యాశాఖలో నూతన అధ్యాయనం : కోళ్ల లలిత

శృంగవరపుకోట (చైతన్యరథం): విద్యాశాఖలో నూతన అధ్యాయానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుడుతున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం అందించారు. వీటితో పాటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం ఎంత ముఖ్యమో.. విద్య అంతే విలువైనదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకానికి అందించే బియ్యం తినేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఒబ్బిన సత్యనారాయణ, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్‌నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండదం మల్లేశ్వరరావు, నాయకులు జుత్తాడ రామసత్యం, చెక్క కిరణ్, అనకాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. వైద్య కళాశాల వసతి భవనంపై కూలడం మహా విషాదమన్నారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇదని అన్నారు.



## జనరంజక పాలనకు జేజేలు : మంత్రి వాసంశెట్టి



రామచంద్రపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేకు కోసి సంబరాలు చేశారు. జనరంజక పాలనకు జేజేలు అంటూ ర్యాలీలు, సభలు నిర్వహించారు. రామచంద్రపురంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలందరి ఆకాంక్షల మేరకు పనిచేస్తూ ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతుందన్నారు. మండపేటలో ఎస్‌ఈసీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. అమలాపురంలో ఎమ్మెల్యే ఆనందరావు, తాళ్లరేవులో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, పి.గన్నవరంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, మలికిపురంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం : మంత్రి కందుల దుర్గేష్

● రాజమహేంద్రవరంలో మున్సిపల్ స్టేడియంలో క్రికెట్ మైదానం నిర్మాణానికి శంకుస్థాపన



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరపాలక సంస్థ, న్యూస్టుడే: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నాగులచెరువు మార్కెట్ వద్ద పోతుల వీరభద్రరావు మున్సిపల్ స్టేడియంలో క్రికెట్ మైదానం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్రీడా చరిత్ర కలిగిన స్టేడియంను పోతుల వీరభద్రరావు పేరుతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. పుష్కరాల నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన సాధించే దిశగా కూటమి అడుగులు వేస్తుందన్నారు. గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... క్రీడాకారులకు మైదానాలు లేక అవస్థలు పడుతున్న తరుణంలో మున్సిపల్ స్టేడియంను క్రికెట్ మైదానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ క్రీడాకారులకు అనువుగా స్టేడియం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేతనర్గ్, కూటమి పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గుంటూరు... నగర వాసులకు ఎంపీ పెమ్మసాని మరో శుభవార్త

●శ్యామలనగర్, సంజీవయ్య నగర్ ఆర్. ఓ.బి.లు మంజూరు

●రూ.159.59 కోట్లు నిధులు మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ

●నిర్మాణ పూర్తి బాధ్యత కేంద్రానిదే, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను : పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు (చైతన్యరథం): "గుంటూరు ప్రజలకు మరో శుభవార్త తెలియజేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు చెప్పిన విధంగా గుంటూరుకు అవసరమైన ఆర్.ఓ.బి.లను ఒక్కొక్కటిగా తీసుకువస్తున్నాం. అందులో భాగంగా శ్యామలా నగర్, సంజీవయ్య నగర్ ఆర్ఓబిలను కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేసింది. ఇందుకుగాను రూ.159.59 కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకుండా భరించే విధంగా కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ అంగీకరించింది." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇప్పటివరకు గుంటూరు పార్లమెంటుకు అవసరమైన ఐదు దశాబ్దాల కలగా ఉన్న శంకర్ విలాస్ ఆర్ఓబితో పాటు గడ్డిపాడు ఆర్ఓబి, పెద పలకలూరు ఆర్ఓబి, నందివెలుగు ఆర్ఓబి, మంగళగిరి ఆర్ ఓ బిలను ఇప్పటిదాకా తీసుకు రాగలిగామని అన్నారు. ఈ ఏడు ఆర్ఓబి లకు గాను రూ.572.47 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని, ఇందులో పూర్తి నిధులను కేంద్ర ప్రభుత్వమే భరించేందుకు బాధ్యత వహిస్తుందని పెమ్మసాని స్పష్టం చేశారు.

**రైల్వే జీఎంకి ధన్యవాదాలు**

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి ఏడు ఆర్వోబిలలో రైల్వే శాఖకు చెందిన ఆరు ఆర్ఓబి ల మంజూరుకు పూర్తి సహకారం అందించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని పెమ్మసాని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు నియోజకవర్గానికి అవసరమైన ఆర్ఓబిల మంజూరుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గుంటూరు నగరంలోని 3 వంతెనల వద్ద ఏర్పడుతున్న డ్రైనేజీ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు సహకరించాలని ఈ సందర్భంగా జి.ఎంని ఆయన కోరారు.

# వైద్యచికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్, ఎల్.వో.సిలు అందచేసిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి లను ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు రోగులకు అందజేశారు. గన్నవరం మండలం బుద్దవరం గ్రామస్తులు భువనేశ్వరి పలగాని రూ.3.50 లక్షలు, కొండపావులూరు గ్రామానికి చెందిన కూచిపూడి కోటేశ్వరమ్మకు రూ.2 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్వోసిలను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ అందజేశారు. వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం లభించేలా కృషిచేసిన యార్లగడ్డకు రోగుల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. పెద్ద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువమందికి సహాయం అందించినట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇచ్చిన హామీ మేరకే తల్లికి వందనం పథకం : యేదుపాటి రామయ్య



విజయవాడ (చైతన్యరథం): ఇచ్చిన హామీ మేరకే తల్లికి వందనం పథకం అమలు చేయడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో భాగంగా శుక్రవారం బడికి వెళ్లే పిల్లలందరికీ రూ.15,000 వేలు చొప్పున తల్లుల ఖాతాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగదును జమ చేయడం హర్షణీయమన్నారు. మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో భవానిపురం శివాలయం సెంటర్‌లో శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యేదుపాటి రామయ్య మాట్లాడుతూ... కూటమి ఏడాది పాలనను రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించారని అన్నారు. ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించ కుండా ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. 2029 నాటికి పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పత్తి నాగేశ్వరావు, కార్యదర్శి పచ్చవ మల్లికార్జున, టీడీపీ నేతలు నెలకుర్తి వెంకటరావు, ముప్వ విజయశ్రీ, బ్రహ్మారెడ్డి, మైనంపాటి రమేష్, సీత చంద్రశేఖర్, అలీ, నజీబ్, బోయపాటి శ్రీనివాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో విద్యార్థి మిత్ర కిట్‌ల పంపిణీ

కొవ్వూరు (చైతన్యరథం): చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్థులకు 'విద్యార్థి మిత్ర కిట్'లను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏపీలో ప్రభుత్వ స్కూళ్లు పునఃప్రారంభమయ్యే రోజునే ఈ నెల 12వ తేదీ నుంచే స్టూడెంట్లకు 'విద్యార్థి మిత్ర కిట్'లు అందిస్తున్నామని, 'విద్యార్థి మిత్ర కిట్'లో యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, బ్యాగ్, బూట్లు, సాక్సులు, డిక్షనరీ కిట్లో ఉంటాయని ఒక్కో కిట్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేసిందని తెలిపారు.

# ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: చీఫ్ విప్ జీవీ

●వినుకొండలో చీఫ్ విప్ జీవీ ప్రజా దర్బార్‌కి విశేష స్పందన



వినుకొండ (చైతన్యరథం): ప్రజా సమస్యల పట్ల అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో ఉండాలని స్పష్టం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, నినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారంలో వినుకొండ నియోజకవర్గాన్ని, పల్నాడు జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాల్సిన అవసరం ఉందన్నారాయన. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మట్లాడారు చీఫ్ విప్ జీవీ. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనంతో జీతాలు తీసుకునే ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వినతుల్లో వచ్చే ప్రతిసమస్యను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రజలంతా ఏ నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని భారీ ఆధిక్యంతో అధికారంలోకి తెచ్చారో దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమవద్దకు వచ్చే అర్జీలను స్కాన్ చేసి అధికారికులకు కూడా పంపిస్తున్నామని తద్వారా రికార్డులు పక్కాగా ఉండి యంత్రాంగంలో కూడా జవాబుదారీతనం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రజాదర్బార్ నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తామందరికీ ఆదర్శంగా పేర్కొన్నారు. పంచాయతీ సర్పంచ్‌లు, వీఆర్వోలు, మండలస్థాయి అధికారులు కూడా ఇకపై ప్రజాసమస్యల పరిష్కారంలో భాగం కావాలని సూచించారు.

# ఒకేరోజు పదివేల కోట్ల రూపాయలకు పైగా తల్లుల ఎకౌంట్లో జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డ్




మైలవరం (చైతన్యరథం): ఒకేరోజు పదివేల కోట్ల రూపాయలకు పైగా తల్లుల ఎకౌంట్లో జమ చేయడం దేశ చరిత్రలో ఒక రికార్డ్ అని, ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సుపరిపాలనకు తొలి అడుగులోనే సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అని మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నలుగురు పిల్లల ఉన్న తల్లులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తూ ఎకౌంట్లో 60వేల రూపాయలు జమ చేయడం సంతోషంగా ఉందన్నారు. పాతిక లక్షల మందికి అమ్మఒడి డబ్బులు ఎగ్గొట్టిన జగన్మోహన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నాడో చెప్పాలని దేవినేని ఉమా ప్రశ్నించారు. విద్రోహశక్తులను రెచ్చగొడుతూ.. గంజాయి బ్యాచ్‌ని పరామర్శించడానికి వచ్చి మహిళలు, పోలీసులపై రాళ్ళు, చెప్పులతో విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా రైతుల ఎకౌంట్లో ఈ నెలలోనే జమ చేయడం జరుగుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. అన్న క్యాంటీన్లతో కూటమి ప్రభుత్వం ప్రతిరోజు లక్షలాదిమంది పేదల ఆకలి తీరుస్తుంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏడాదికి 34 వేల కోట్లు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లబ్ధిదారులకు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని, మామిడి, టొబాకో సహా ఇతర పంటలకు ఉన్న ఇబ్బందులను తక్షణమే తొలగిస్తూ రైతులకు ఉపశమనం కలిగించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, డ్రోన్లు, వ్యవసాయ పనిముట్లు అందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, విశాఖ ఉక్కుకు కేంద్ర నిధులు సాధించడంతోపాటు.. విశాఖ రైల్వే జోన్ కూడా తొలి ఏడాదిలోనే సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అంతులేని అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని దేవినేని ఉమా హెచ్చరించారు.

# పక్కాగా ఎన్‌హెచ్ 65 విస్తరణ పనులు... సమస్యలు తలెత్తకుండా డీపీఆర్

## ●అన్ని శాఖలను సంప్రదించాలి... విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ(చైతన్యరథం): విజయవాడ - హైదరాబాద్ సెక్షన్‌లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరులైన్ల రహదారిగా విస్త రణలో భాగంగా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తుది డీపీఆర్‌ను పక్కాగా రూపొందించాలని ఎంపీ కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ - విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారిని ఆరు లైన్లుగా విస్తరించే ప్రాజెక్టుకు సంబం ధించి శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమా వేశ మందిరంలో సమావేశం జరిగింది. ఎన్‌హెచ్‌ఏఐ, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, నగరపాలక సంస్థ తదితర శాఖలతో ఐకాన్స్ ఇంజ నీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను భాగస్వామ్య పక్షాలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... హైదరాబాద్ నుంచి విజయవాడ సెక్షన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ 226 కిలోమీటర్ల మేర ఎన్ హెచ్ 65 రహదారిని ఆరులైన్ల రహదారిగా విస్తరించడం శుభపరి ణామన్నారు. అయితే ప్రాజెక్టు రూపొందించడంలో అన్ని శాఖల సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఎటు వంటి సమస్యలు తలెత్తకుండా ప్రాజెక్ట్ రిపోర్ట్ పక్కాగా ఉండాలని సూచించారు. ఎన్‌హెచ్ 65 తెలంగాణ రాష్ట్రం మందోళ్ళగూడెం గ్రామం నుంచి ప్రారంభమై ప్రధానంగా చౌటుప్పల్, చిట్యాల, నార్కెట్‌పల్లి, నకిరేకల్, సూర్యారావుపేట, కోదాడ మీదుగా నంది గామ, కీసర, పరిటాల, మూలపాడు, ఇబ్రహీంపట్నం నుంచి గుంటుపల్లి విలేజ్ వరకు 266 కిలోమీటర్లు ఆరులైన్ల రహదారిగా విస్తరించనుందని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతా ల్లోని బ్లాక్ స్పాట్స్ వద్ద విస్తరణలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇబ్రహీంపట్నం నుంచి గొల్లపూడి వరకు హెవీ ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని విస్తరణ ఉండాలన్నారు. బెంజ్ సర్కిల్ నుంచి ఆటోనగర్ వరకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహించడాన్ని తక్షణమే పరిష్కరించి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు. నోవాటెల్ హోటల్ వద్ద సర్వీస్ రోడ్డుకు అలైన్‌మెంట్ పూర్తయిందని, ఎన్‌హెచ్‌ఏఐకి పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... శాఖల సమ న్వయంతో విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# స్కూల్ బస్సులపై గ్రీన్ ట్యాక్స్ తొలగింపు

## ●ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ హర్షం... మంత్రి మండిపల్లికి అభినందనలు

అమరావతి(చైతన్యరథం): స్కూలు బస్సులపై గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు నిర్ణయంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసా ద్‌రెడ్డిని విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జేఏసీ డెమోక్రటిక్ (ఏపీపీఎస్ఏ) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రికి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. కరోనా కాలంలో రెండేళ్ల పాటు స్కూల్స్ మూతబడిన నేపథ్యంలో వాడుక లో లేని స్కూల్ బస్సులకు పన్నులు, బీమా ఖర్చులు చెల్లించాల్సి వచ్చిందని లేఖలో పేర్కొన్నారు. స్కూల్ బస్సులు రోజుకు కేవలం 50-60 కిలోమీటర్లకే పరిమితమవుతాయని, సంవత్సరం పొడవు నా 220 రోజులు మాత్రమే నడుస్తాయని, గరిష్ఠంగా 15 ఏళ్లలో 2 లక్షల కిలోమీటర్లకే వాడుక ఉంటుందని వివరించారు. ఈ నేప థ్యంలో తెలంగాణలో అమలుచేస్తున్న విధంగా ఏపీలో కూడా వాహనాల జీవితకాలాన్ని రెండేళ్లు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ మదన్‌మోహన్‌రెడ్డి, కో కన్వీనర్ మోహన్‌రావు, తులసి ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు, డెమోక్రటిక్ (ఏపీపీఎస్ఏ) సభ్యులు పాల్గొన్నారు.

# విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట... రంగన్నగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్ల పంపిణీ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గన్నవరం శాసనభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం" కింద మంజూరు చేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారంలను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరి లక్ష్మినారాయణతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు పంపిణీ చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం పరిపాలన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు "తల్లికి వందనం" పథకం క్రింద రాష్ట్రంలో 67 లక్షల మందికి రు.8,000 కోట్లు ఇవ్వటం గొప్ప విషయమని కృష్ణాజిల్లాలో ఈ పథకం కింద 1.70 లక్షల మందికి, బాపులపాడు మండలంలో 4,000 మందికి, రంగన్నగూడెంలో 96 మందికి మంజూరు చేయటం గొప్ప విషయమన్నారు.

# తల్లికి వందనం లబ్ధిదారుల హర్షం... చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



నూజివీడు(చైతన్యరథం): చాట్రాయి మండలం కోటపాడులో మంచిన పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో తల్లికి వందనం అమలు, సుపరిపాలనకు ఏడాది సందర్భంగా శుక్రవారం వేడుకలు నిర్వ హించారు. తల్లికి వందనం పథకంలో నిధులు విడుదల కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులు బొంతు భవ్యశ్రీ, మద్దినేని షన్విక సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశా రు. మంచిన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థు ల తల్లులకు కానుకగా ఎన్నికల హామీల్లో ఒకటైన తల్లికి వందనం పథకం కింద 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. కోటపాడు గ్రామంలో 365 మంది లబ్ధిదారులు ఉన్నారని, ఎంతమంది ఉన్నా తల్లికి వందనం వర్తి స్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగారపు స్వప్న, సోమవా రపు లక్ష్మి, మంచిన ఝాన్సీ, బొంతు స్వాతి, చీకటి కవిత, పాకల పాటి నాగలక్ష్మి, జువ్వ సుకన్య పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే.. ప్రభుత్వ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం

## ●మండిపడ్డ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "కూటమి ప్రభుత్వంపై.. పథకాల అమలుపై పనిగట్టుకొని మరీ దుష్ప్రచారం చేయడం వైసీపీ నేతలకు, ఆ పార్టీ పేటీఎమ్ బృందానికి ఒక వ్యసనంలా మారింది. పద్ధతి మార్చుకోకుండా, వికృతానందం పొందుతూ వారు చేసే విషప్రచారానికి వారు తగిన మూల్యం చెల్లించుకుంటారు. సుపరిపాలన ఏడాది పూర్తైన శుభసందర్భాన్ని పురస్కరిచుకొని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుచేస్తుంటే ఓర్వలేని వైసీపీ పెయిడ్ ప్రచారకర్తలు డబ్బులు బ్యాంకుల్లో పడటం లేదని, కోతలు పెట్టారని, అర్హులకు అన్యాయం జరిగిందని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆర్థిక సమస్యల వల్ల పథకం అమల్లో జరిగే కొద్దిపాటి జాప్యాన్ని కూడా వక్రీకరించి ప్రచారం చేయడం మంచి విధానం కాదు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తల్లికి వందనం అమలుపై అధికారయంత్రాంగం సమీక్షిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిధులు అందేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యాకిట్ల పంపిణీతో పాటు, తల్లికి వందనం అమలుపై ప్రత్యేకశ్రద్ధ పెట్టారు. పథకాన్ని ప్రకటించిన నిమిషం నుంచీ సంపూర్ణంగా అమలయ్యే వరకు సంబంధిత శాఖల యంత్రాంగంతో ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం.. వ్యవస్థల మధ్య సమన్వయం వంటి వాటిపై కనీస అవగాహన కూడా లేకుండా, వెకిలి ఆనందం కోసం చేసే వెర్రి ప్రచారాన్ని తక్షణమే కట్టిపెట్టండి.

**వాస్తవాలు గ్రహించకుండా పనిగట్టుకొని ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ప్రభుత్వం ఉపేక్షించదు**

జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడినపెడుతూనే, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏడాదిలోనే ఎన్నో పథకాలు అమలు చేశారు. సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్‌టైటిల్ యాక్ట్ రద్దు, నాలాపన్ను.. చెత్తపన్ను రద్దు, అన్నాక్యాంటీన్ల పునరుద్ధరణ, మత్స్యకారులకు, చేనేతలకు ఆర్థిక సహాయం, మెగా డీఎస్సీ అమలు, ఠంఛన్‌గా ఒకటోతేదీనే జీతాల చెల్లింపు, ఎస్సీ వర్గీకరణ అమలు, ఇంటింటికీ సురక్షిత తాగునీరు, అర్చకులు, నాయీబ్రాహ్మణుల జీతాలు పెంపు, 21 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానం, చేనేత మగ్గాలకు, ఎస్సీ.. ఎస్టీలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, జీవోలు 217, 117 రద్దు, రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతుల వంటి ఎన్నో ప్రజోపయోగ పనులు, పథకాలు చేపట్టడం జరిగింది. వాటితో పాటు రాజధాని అమరావతి, పోలవరం పునర్నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. తల్లికి వందనం పథకంపై కూటమిప్రభుత్వం ఐదేళ్లలో రూ.10వేల కోట్లు ఖర్చుపెట్టనుంది. కానీ జగన్‌రెడ్డి తన హయాంలో అమ్మఒడికి పెట్టిన ఖర్చు రూ.5వేలకోట్లే. మీ పిల్లల చదువుల బాధ్యత నాదని 2019 ఎన్నికల ప్రచారంలో ప్రజల్ని నమ్మించిన జగన్, అధికారంలోకి వచ్చాక హామీ ప్రకారం రూ.15వేలు ఇవ్వకుండా రూ.13వేలే చెల్లించాడు. అర్హుల సంఖ్యలో కూడా కోతపెట్టాడు. ఆనాడు కోతపెట్టిన సొమ్ము జగన్ తన జేబులో వేసుకున్నాడని వైసీపీనేతలు చెప్పగలరా? ఇటువంటి వాస్తవాలు గ్రహించకుండా దురాభిమానంతో, వ్యక్తి ఆరాధనతో విషం చిమ్ముతూ, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసేవారిని ప్రభుత్వం ఉపేక్షించదు.

# అపర సంజీవని సీఎంఆర్‌ఎఫ్

## ●రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఆర్థిక అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. నగరంలోని షేక్ కరిమున్నీసా, చేవూరి రమాదేవి, కందుల శివసృజన్ రామిరెడ్డి వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆస్పత్రులతో చికిత్స తీసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం వీరందరూ అప్పులు చేసి, వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్‌ను సంప్రదించగా వెంటనే స్పందించారు. బాధితుల వివరాలు తెలుసుకుని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో షేక్ కరిమున్నీసాకు రూ.1.49,538, చేవూరి రమాదేవికి రూ.2,32,099, కందుల శివసృజన్ రామిరెడ్డికి 100280 మంజూరయ్యారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది పాలన ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా సాగిందని తెలిపారు. ఒక విజనరీ లీడర్ సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తిరిగి రాష్ట్రంలో ప్రగతికి బాటలు పడ్డాయని వివరించారు.

# తల్లికి వందనం.. సీఎం చంద్రబాబుకు అభినందన చందనం

## ముఖ్యమంత్రిని కలిసిన దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, దర్శి, హామీ అమలు చేసినందుకు తల్లుల తరపున కృతజ్ఞతలు



దర్శి, (చైతన్యరథం): దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతపై పార్టీ నుండి విడుదల చేసిన బుక్లెట్ ను ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... ఈ ఏడాది కాలంలో మీరంతా కష్టపడుతున్నారు, మీ కష్టాన్ని నేను చూస్తున్నాను. మనం ఇచ్చిన హామీలను కూడా ఒక్కొక్కటి అమలు చేద్దాం. సంక్షోభంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మనం వెనుకాడడం లేదని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లండి, ఏడాది పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ చేయండి. సంక్షేమం అభివృద్ధి ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకోండి. కూటమి ప్రభుత్వ పథకాల అమలుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలని చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండటమే లక్ష్యమని చంద్రబాబు వివరించారు. మీరు చేస్తున్న కృషిని చూస్తున్నాను, బుక్లెట్ లో ఈ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి చూసి చంద్రబాబు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లను అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తల్లికి వందనం పథకాన్ని సంక్షోభంలో కూడా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన సీఎం చంద్రబాబుకు తల్లుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది ప్రతి కుటుంబంలోని తల్లుల్లో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఏడాది పాలనపై దర్శిలో జరిగిన ర్యాలీలో అనేకమంది ఆడబిడ్డలు, అక్క చెల్లెలు పాల్గొన్నారని ఈ ఏడాది కూటమి ప్రభుత్వం మాకు ఎంతో భరోసానిచ్చిందని వివరించారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్ చేసిన అవమానం పట్ల మహిళల్లో ఆగ్రహావేశాలు కనిపిస్తున్నాయని కూడా ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. పొదిలిలో మహిళలపై జరిగిన రాళ్లదాడి సంఘటనపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. వెంకటాచలంపల్లి టు దొనకొండ డబుల్ రోడ్డుకు అవసరమైన 50 కోట్ల నిధులు మంజూరు, దర్శి లోని ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూలు నిర్మాణం పనులు పునః ప్రారంభించడం, గ్రామాల్లో అంతర్గత రోడ్లు, తదితర దర్శిలో జరుగుతున్న అభివృద్ధి రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. దర్శి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటాను, మీరు ప్రజల్లో ఉండండి ప్రజల కోసం పని చేయండి. ప్రభుత్వపరంగా మీకు మేము అండగా ఉంటామని చంద్రబాబు ఇచ్చిన భరోసా తనకెంతో ఆనందంగా ఉందని, ఏడాది కూటమి ప్రభుత్వ పాలన ప్రజలలో సంతృప్తినిస్తుందని చంద్రబాబుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసినట్లు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ తెలిపారు.




# అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు సంతాపం

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయోత్సవాలు వాయిదా
## నివాళులు అర్పించిన కూటమి నాయకత్వం..!

ఉదయగిరి, (చైతన్యరథం): అహ్మదాబాద్ విమానప్రమాద సంఘటన నేపథ్యంలో కూటమి ఏడాది పాలన విజయోత్సవాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిర్ణయం మేరకు వాయిదా వేశారు. అలాగే ప్రమాద మృతులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కదిరి రంగారావు, వంటేరు జయచంద్ర రెడ్డి, కన్వీనర్లు సిహెచ్ బయన్న, మధు మోహన్ రెడ్డి, చంద్రా మధుసూదన్ రావు, సీనియర్ నాయకులు గూడా నర్సారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, వెంగప నాయుడు, దామా మహేష్, బొల్లినేని వెంకట రామారావు, యారవ కృష్ణయ్య, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, ఇతర ముఖ్య నేతలు తదితరులు ఉన్నారు.

## మృతుడు నల్లపునేని కుటుంబానికి ఎమ్మెల్యే సాయం రూ. 50 వేలు

వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు మండలం జనార్ధనపురం గ్రామానికి చెందిన నల్లపునేని మల్లేష్ తమ్ముడు, నల్లపునేని నాగార్జున(28) శుక్రవారం మృతి చెందగా, స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆదేశాల మేరకు వింజమూరు టిడిపి నాయకులు వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భౌతిక కాయానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు నల్లపునేని నాగార్జున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.



# విధ్వంసం నుండి వికాసం వైపు ఏపీ

## నెల్లూరులో కూటమి ఏడాది పాలన విజయోత్సవాలు

నెల్లూరు, (చైతన్యరథం): సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా, వినూత్న ఆలోచనలు, నూతన పరిశ్రమలు, పెట్టుబడులతో నవ్యంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ముందుగు వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువనేత, మంత్రి లోకేష్‌కు, డీసీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణకు నెల్లూరు టీడీపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ఏడాది పాలన విజయోత్సవాల్లో భాగంగా టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 48డివిజన్ కార్పొరేటర్ ఎస్సార్ ఇంతియాజ్, నూర్ భాషా నాయకులు బాబర్, పొలిటికల్ టీం, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, రత్నం బూత్ ఇన్చార్జులు మదనం బేటి మునిశేఖర్, కంచి కృష్ణ, కలవకుంట సుధాకర్, మహాభాషకంచి కిరణ్, మురళీధర్ రెడ్డి, సునీల్ సింగ్ గౌడ్‌వీరమల్లు చంద్ర, అభిసారికపట్నం కవిత, కొత్తూరు శ్వేత, పాజర్ల సుహాసిని, జలీల్, జమీర్, మనోహర్, క్రిష్ణ, సూళ్లూరు చెంగయ్య చారి తదితరులు పాల్గొన్నారు.



# విలువైన విద్యనందించడమే వీపీఆర్ (విద్య) లక్ష్యం

- వీపీఆర్ విద్య పాఠశాలలో విద్యార్థులకు కిట్ల పంపిణీ
- పేద పిల్లల ఉన్నత చదువులకు కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- సీఎం చంద్రబాబు విద్యాభివృద్ధికి విశేషకృషి : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): విలువలతో కూడిన విద్యను అందించడమే వీపీఆర్ విద్య పాఠశాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కనుపర్తిపాడు లోని విపిఆర్ విద్య పాఠశాలలో శుక్రవారం స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే, ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నిరుపేద పిల్లలకు అందించేందుకు 2016లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ విద్య పాఠశాలను ప్రారంభించారన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు కారణమైన ప్రిన్సిపాల్‌ను, అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పేద పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే వీపీఆర్ విద్య పాఠశాల ప్రధాన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది 587 మార్కుల సాధించిన గాయత్రి అనే విద్యార్థిని ఉన్నత చదువులకు వీపీఆర్ ఫౌండేషన్ సహాయం చేస్తుందన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సేవా తత్పరతకు వీపీఆర్ విద్య ఒక కొలమానమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాల విద్య అభివృద్ధి చెందుతుందని, ఇటీవల షైనింగ్ స్టార్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విపిఆర్ లాంటి వ్యక్తిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మీ ద్వారా మరో 10 మంది విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని ఆమె కోరారు. పిల్లల విద్యాభివృద్ధిపై ఆయా తల్లిదండ్రులు తప్పకుండా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత అటు పాఠశాలతో పాటు ఇటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని చెప్పారు. రోజులో ఒక గంట సమయం విద్యార్థులతో గడిపితే అనేక విషయాలు తెలుస్తాయని అన్నారు. విపిఆర్ విద్య పాఠశాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థి అంటే సమాజంలో ఒక గౌరవం ఏర్పడాలన్నారు. ఇక్కడ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ లేని విద్యార్థులను ఇంటికి పంపే విషయంలో ఎలాంటి సంకోచం ఉండదన్నారు. కాబట్టి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజాన్ని తీర్చిదిద్దేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







### హంద్రీనీవా నీరందించే

# పేరూరు పనులు మొదలు పెట్టండి

**జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి, కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలని కోరిన ఎమ్మెల్యే, సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు**

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.





## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన బాధాకరం

**సంతాపం తెలిపిన పరిటాల శ్రీరామ్ తదితరులు**

ధర్మవరం, (చైతన్యరథం) : అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని,పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రమాద ఘటనలో గాయపడిన వారు త్వరితగతిన కోలుకోవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. ప్రమాదఘటనలో మృతి చెందిన వారికి తీవ్రసంతాపం వ్యక్తం చేస్తూ పరిటాల శ్రీరామ్ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు శ్రీరామ్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ప్రగతి సాధకుడు సీఎం చంద్రబాబు..

## పదవీ భ్రష్టుడు మాజీ సీఎం జగన్‌రెడ్డి : టీఎన్ఎస్ఎఫ్ నేతల ధ్వజం

**అమ్మఒడి అమలు చేసిన చంద్రన్న చిత్రపటానికి పాలాభిషేకం**

జమ్మలమడుగు, (చైతన్యరథం): జమ్మలమడుగు పాత బస్టాండు సర్కిల్‌లోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి తల్లికి ఎంతమంది పిల్లలు చదువుతున్నప్పటికీ వారందరికీ కన్నతల్లి బ్యాంకు ఖాతాలో ఒక్కొక్కరికీ రూ. 13వేల చొప్పున ప్రభుత్వం జమ చేసిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీను నిలబెట్టుకుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తున్నారన్నారు. వైసీపీ మూకలు పని కట్టుకొని అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికైనా వారు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఏదో ముఖ్యమంత్రి అవుతారని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో జగన్‌రెడ్డి పార్టీకి కనీసం ఒక సీటు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఈ ఐదు సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు నెరవేర్చి మళ్లీ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేస్తున్నారని అభివృద్ధికి ఆయన పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రఅధికార ప్రతినిధి నవీన్ రాయల్, టీడీపీ నాయీ బ్రాహ్మణ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ప్రజల గోవిందు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, చిన్న. నాని. టిఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి సిద్దు రాయల్ టిఎన్ఎస్ఎఫ్ జమ్మలమడుగు అధ్యక్షుడు చామంతి మహేష్ పార్థసారథి. మధు. ప్రసాద్. యువ. ప్రతాప్. పాల్గొన్నారు.



## అరాచకశక్తుల అణిచివేతలో రాజీ పడొద్దు

**4వ పట్టణ నూతన సీఐ జగదీష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**
**ఎమ్మెల్యే దగ్గుపాటినిమర్యాదపూర్వకంగా కలిసిన సీఐ జగదీష్**

అనంతపురం, (చైతన్యరథం): శాంతి భద్రతల పరిరక్షణ, అరాచక శక్తులను కట్టడి చేయడంలో ఎక్కడా రాజీ పడవద్దని 4వ పట్టణ సీఐ జగదీష్‌కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి.. మర్యాదపూర్వకంగా కలిశారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అంశాల గురించి చర్చించారు. ఎక్కడైనా సరే అధికార పార్టీ పేరు, తన పేరు చెప్పి హద్దులు మీరితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి స్వేచ్ఛగా పని చేయవచ్చన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సీఐ జగదీష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.





అమరావతిపై అవహేళన... కర్నూలు మహిళల ఆక్రందన

# అనంతలో జాతరలా మెగా ఉద్యోగమేళా

**ఇక మూడు నెలలకోసారి మేళా : ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డిఆర్‌డిఏపిడి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## పప్పిరెడ్డి తేనీటి విందులో టీడీపీ యువ నేత నిశ్చల్ నాగిరెడ్డి

రామాపురం, (చైతన్యరథ): రామాపురం మండలం, హసనాపురం గ్రామం, పప్పిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన నాయకులు పప్పిరెడ్డి. రమేష్ రెడ్డి ఇరుగులమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందులో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు, టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి గారు పాల్గొన్నారు. గ్రామస్తులతో సాన్నిహితంగా మెలిగిన ఆయన, వారి సమస్యలు ఆరా తీశారు. తేనేటి విందును ఆహ్లాదకరంగా గడిపిన నిశ్చల్ నాగిరెడ్డి, గ్రామస్థుల సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు.



తల్లికి వందనం.. పిల్లలకు పర్వదినం

# విమాన ప్రమాదం తీవ్రంగా కలిచివేసింది

## - దుర్ఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రధాని

అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో విమాన ప్రమాద ఘటన స్థలాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలను తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రమాదం తనను తీవ్రంగా కలచి వేసిందని, అధికారులు అవిశ్రాంతంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి, తదితరులు ఉన్నారు. ఎయిర్ ఇండియా విమాన ఘోరప్రమాదం దేశాన్ని తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసిన విషయంతెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265మంది మృతిచెందారు. ప్రమాద సమయంలో విమానంలో 230మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్కరు తప్పఅందరూ మృతి చెందారు. అదే విధంగా విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలడంతో ఆభవనం ధ్వంసమై 24మంది వైద్యవిద్యార్థులు మృత్యువాత పడ్డారు. 50మందికి పైగా గాయపడ్డారు.



### రూపానీ కుటుంబ సభ్యులకు ఓదార్పు

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బీజేపీ నేత, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయరూపానీ కుటుంబసభ్యులను ప్రధాని మోదీ పరామర్శించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో విజయ్ రూపానీ కూడా మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

### మృత్యుంజయుడికి
## మోదీ పరామర్శ

విమాన ప్రమాదంలో గాయపడి అహ్మదాబాద్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న క్షతగాత్రులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన ఒకే ఒక్క ప్రయాణికుడు రమేష్‌తో మోదీ మాట్లాడారు. ప్రమాదం నుంచి తానేలా బయటపడ్డానో ప్రధానికి బాధితుడు వివరించాడు. హాస్టల్ భవనం ధ్వంసమై గాయపడిన వైద్య విద్యార్థులతోనూ ప్రధాని మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు.



### బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలు
## తాత్కాలికంగా నిలిపివేత?

న్యూఢిల్లీ: అహ్మదాబాద్ ఘోర విమాన దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. భద్రతా సమీక్ష జరిపేంతవరకు బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానాలను నిలిపివేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. తొలుత తాత్కాలికంగా సేవలు నిలిపివేసి.. భద్రతా సమీక్ష నిర్వహించిన అనంతరం పూర్తిగా నిలుపుదల చేయాలా? కొనసాగించాలా? అన్నదానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ మేరకు భారత్, అమెరికా ఏజెన్సీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా తాజా దుర్ఘటనకు సంబంధించి దర్యాప్తు పూర్తయిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముంది. ఎయిరిండియాతోపాటు విమాన నిర్వహణ విధానంపై ఇతర విమానయాన సంస్థలకు కూడా కేంద్రం నోటీసులు పంపే అవకాశముందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర ప్రమాదంలో 265 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటన గగనతలంలో ప్రయాణాల భద్రతకు సంబంధించిన అంశాలను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. ప్రపంచంలోని వివిధ సంస్థల తయారీ విమానాలతో పోల్చినప్పుడు బోయింగ్ విమానాలు సాంకేతికత, భద్రత, వేగం, ఇంధన వినియోగం పరంగా అత్యున్నతమైనవనే అభిప్రాయం ఉంది. అయితే, అహ్మదాబాద్ ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ విమానాలు ఏ మేరకు సురక్షితమైనవనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డ్రీమ్‌లైనర్ 787-8 విమానం బాడీని 50 శాతం కంటే ఎక్కువ కార్బన్ ఫైబర్ సమ్మేళనాలతో నిర్మిస్తారు. ఇది స్టీల్ కంటే దృఢమైనది. అల్యూమినియం కంటే తేలికైనది. దీంతో ఇంధనాన్ని సమర్థంగా వినియోగించుకొంటుంది. పర్యావరణహితమైనదిగా దీనికి పేరుంది. అత్యాధునిక నేవిగేషన్ వ్యవస్థలు దీని సొంతం.


అహ్మదాబాద్‌లో గురువారం బోయింగ్ 787-8 విమానం మధ్యాహ్నం 1.30 గంటలకు టేకాఫ్ అయిన వెంటనే అనూహ్యంగా బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనాల్లోకి దూసుకుపోయింది. ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఇంజన్లలో ముందుకు లాగే శక్తి కోల్పోవడం, పక్షి ఢీకొనడం వంటివి విమానం కూలిపోవడానికి కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం అత్యాధునిక నేవిగేషన్ వ్యవస్థలు కలిగి ఉండి ఇంధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటుందనే పేరుంది. 2011 అక్టోబర్‌లో ఈ డ్రీమ్‌లైనర్ సేవలు మొదలైనప్పటి నుంచి గత 14 ఏళ్లలో 100 కోట్ల మంది ప్రయాణికులను సురక్షితంగా చేరవేసిందని, నేవియేషన్ చరిత్రలో ఏ డ్రీమ్‌లైనర్ కూడా ఇంత వేగంగా రికార్డు సాధించలేదని బోయింగ్ వెబ్‌సైట్ చెబుతోంది. ఈ మోడల్ ప్రవేశపెట్టినప్పటి నుంచి 2,500 వరకూ 787-8ల అమ్మకాలను బోయింగ్ జరుపగా, ఎయిర్ ఇండియా 47 విమానాలకు కొనుగోలు చేసింది.

# నా సీటు ఊడి దూరంగా పడ్డా

- అందువల్లే మంటలు అంటుకోలేదు
- ఘోర ప్రమాదంలో మృత్యుంజయుడి వివరణ








అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావత్‌దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఏఐ-171 విమానం కుప్పకూలడంతో విమానంలో ఉన్న 241 మంది సహా మొత్తం 265మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపే అందరి ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. అయితే విమానంలో ప్రయాణిస్తున్న ఒక్కరు మాత్రం ఈప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటీష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. విమానంలో 11ఏ సీట్లో కూర్చున్న రమేష్..విమానం టేకాఫ్ అయిన 30సెకండ్లకు పెద్ద శబ్దం వచ్చిందని ఆ వెంటనే విమానం కూలిపోయిందని చెప్పారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడంతో దూరంగా ఎగిరిపడ్డా. అందుకేవిమానంలో చెలరేగినమంటలు తనకు అంటుకోలేదని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలుఅయ్యాయి. ప్రమాదవశాత్తూ ఓ భవనంపై విమానం కూలి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటుసమీపంలో భారీడ్యామేజ్ జరిగింది. మొదట నేను చనిపోయానని అనుకున్నా. ఆ తర్వాత నేను బతికున్నట్లు గ్రహించా. కళ్లు తెరిచి చూసేసరికి తన చుట్టూ మృత దేహాలే ఉన్నాయి. విమాన శకలాల నుంచి పాకుకుంటూ బయటపడ్డా.

బ్రిటన్లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపు మరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

### ఆ సీటే కాపాడిందా?

ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌లోని సీట్ నంబర్ 11ఏ లో కూర్చున్న రమేష్ ప్రాణాలతో బయటపడటం అద్భుతంగానే భావిస్తున్నారు. అయితే, ఆ సీటు అత్యవసర ద్వారాల్లో ఒకదానికి దగ్గర్లో ఉండటం ప్రమాదం నుంచి బయటపడటానికి దోహదం చేసి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

సీట్ మ్యాప్ ప్రకారం.. ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787-8 విమానాల్లో ఎకానమీ క్లాస్ లో మొదటి వరుసలో ఉన్న ఆరు సీట్లలో 11ఏ ఉంది.

అత్యవసర నిష్క్రమణ ద్వారాల్లో ఒకదానికి దగ్గర్లో ఉన్న సీటు ఇది. అంతేకాదు గ్యాలరీ ఏరియాకు సమీపంలో ఉంటుంది. విశ్వాస్ కుమార్ ఎలా బయటపడ్డారని చెప్పడం తొందరపాటే అయినప్పటికీ.. ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌కు సమీపంలో ఉండటం కూడా ఆయన బయటపడటానికి కారణాల్లో ఒకటి అయి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. 11 ఏ సీటు ఎమర్జెన్సీ ఎగ్జిట్ రోలో ఉండడం వల్ల, విమానం ప్రమాదానికి గురైన సమయంలో రమేష్ బయటపడటానికి అవకాశం ఏర్పడింది. ఆయన మాట్లాడుతూ విమాన ప్రమాదం తర్వాత తన సీటు ఎగిరి దూరంగా పడిపోయిందని, అందుకే తాను బతికినట్లు చెప్పారు.

## గాలిలో మూడు గంటలు

### వెనక్కి మళ్లిన ముంబై-లండన్ ఎయిర్ ఇండియా విమానం

ముంబై: ముంబై లండన్ వెళ్లాల్సిన ఓ ఎయిరిండియా విమానం కొన్ని గంటలకే వెనక్కి మళ్లింది. ఇందుకు గల కారణాలు తెలియరాలేదు. ఫ్లైట్ రాడార్ 24 డేటా ప్రకారం..ముంబై ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5.39 గంటలకు ఎయిరిండియా ఏఐసీ129 విమానం లండన్ బయల్దేరింది. మూడు గంటల పాటు గాల్లో ఉన్న ఆ విమానం తిరిగి ముంబయికి చేరుకుంది. విమానాన్ని మళ్లించడానికి గల కారణాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. అయితే, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది.



దీంతో ఈ ప్రాంతంలో పలు చోట్ల గగనతలాలపై ఆంక్షలు విధించారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పలు విమానాలను దారిమళ్లించారు. కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇరాన్ గగనతలం మూసివేతతో ఎయిరిండియా విమానాలకు అంతరాయం ఏర్పడింది. పలు విమానాలు వెనక్కి మళ్లాయి. ఇప్పటివరకు మొత్తం 16 విమానాలకు అంతరాయం కలిగినట్లు ఎయిరిండియా సంస్థ వెల్లడించింది. ప్రయాణికులు తాజా వివరాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని సూచించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.



# మొదలైంది.. మూడోయుద్ధం!

ఇప్పటికే రెండు యుద్ధాలతో అతలాకుతలమవుతున్న ప్రపంచం.. ఇప్పుడు మూడో యుద్ధం అంచున నిలబడింది. గత కొద్దిరోజులుగా పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు.. గురువారం అర్ధరాత్రి నుంచి బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్.. ఇప్పుడు ఇరాన్‌పైనా మిలటరీ చర్యను మొదలుపెట్టింది. ఇరాన్ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ఉపక్రమించింది. ఈ విషయంలో అమెరికా సూచననూ పక్కనపెట్టిన ఇజ్రాయెల్.. 'అణు పరీక్షల' ఆలోచనను ఉపసంహరించుకునే వరకూ దాడులు ఆపేది లేదని హెచ్చరించింది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరట ఇజ్రాయెల్ మొదలుపెట్టిన దాడులను తిప్పికొట్టేందుకు ఇరాన్ సైతం అదే స్థాయిలో ఏర్పాట్లు చేసుకుంది. ఇజ్రాయెల్‌పై వందల డ్రోన్లను ప్రయోగించడంతోపాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపైనా దాడులు చేస్తామని ఇరాన్ ప్రకటించడం గమనార్హం. ఇజ్రాయెల్‌పై ప్రతిదాడిగా 100 డ్రోన్లను ఇరాన్ ప్రయోగించింది. గత కొన్ని గంటల్లో టెహ్రాన్ దాదాపు 100 డ్రోన్లను ప్రయోగించినట్లు ఐడీఎఫ్ ప్రతినిధి పేర్కొన్నారు. వాటిని కూల్చివేయడంపై ఇజ్రాయెల్ దృష్టి పెట్టిందన్నారు. ఇరాన్‌లో ప్రయోగించిన డ్రోన్ ఇజ్రాయెల్‌కు చేరుకోవాలంటే కొన్ని గంటల సమయం పడుతుంది. షహెద్-196 శ్రేణి డ్రోన్లు ఇరాక్ గగనతలం మీదుగా ఎగురుతున్న వీడియోలు ఇప్పుడు వైరల్గా మారాయి. దీంతో పశ్చిమాసియాలోని స్థావరాల్లో ఉన్న సైనికులను ఖాళీ చేయించడంతోపాటు, రాయబార కార్యాలయాల సిబ్బందిని తగ్గించమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలిచ్చారు. ప్రతి దాడులకు వందల బాలిస్టిక్ క్షిపణులను సిద్ధం చేసుకున్న ఇరాన్.. ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు మొదలుపెట్టింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులకు తెగబడే అవకాశం కూడా లేకపోలేదు. ఇజ్రాయెల్ ముందస్తు దాడులు.. ఇరాన్ ప్రతి దాడుల నేపథ్యంలో ఇరు దేశాలూ 'అత్యయిక' పరిస్థితిని ప్రకటించుకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడులతో తమకు సంబంధం లేదని అమెరికా ప్రకటించుకుంటే.. మిత్ర దేశాల్లాంటి ఇజ్రాయెల్, ఇరాన్‌లు -దాడులకంటే దౌత్యపరమైన మార్గంలో సమస్యను పరిష్కరించుకోవడం ఉత్తమమని, అందుకు అవసరమైన సహాయం చేయగలమని భారత్ ప్రకటించింది. ఇప్పటికే రెండు యుద్ధాలతో ప్రపంచం అతలాకుతలమవుతుంటే -మొదలైన మూడో యుద్ధం ఎటు దారితీస్తుందోనన్న భయాందోళనలు ప్రపంచాన్ని కమ్ముకుంటున్నాయి. మూడో యుద్ధం పరిణామాలు తీవ్రమై.. మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న యద్ధ విశ్లేషకుల కథనాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విరుచుకుపడిన ఇజ్రాయెల్

ఇరాన్ అణుకర్మాగారం లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు తెగబడింది. దాడులు చేయొద్దని అమెరికా వారించినా టెల్అవీవ్ పెడచెవిన పెట్టి మరీ టెహ్రాన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రంపై దాడులకు పాల్పడటం గమనార్హం.

ఈ దాడులకు ఇరాన్ ప్రతిస్పందించే అవకాశం ఉండటంతో దేశవ్యాప్తంగా ఇజ్రాయెల్ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఇజ్రాయెల్ పౌరులే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడులు చేసే అవకాశం ఉందని ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ హెచ్చరిస్తూ.. దేశమంతటా ఎమర్జెన్సీ విధించే ఉత్తర్వులపై సంతకం చేశారు. దాడులను ఐడీఎఫ్ దళాలు ఎక్స్ వేదికగా ప్రకటిస్తూ.. ఇరాన్‌పై తొలి దశ సైనిక చర్య ముగిసిందని ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ సైతం ధ్రువీకరించింది. దాడుల్లో భారీ ప్రాణనష్టం సంభవించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించిన ఇరాన్.. కెర్మాన్షా, లోరెస్థాన్, టెహ్రాన్లలోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు చోటుచేసుకున్నట్టు ప్రకటిస్తూ.. సైన్యానికి హై అలర్ట్ జారీ చేసింది.

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ సహా పలువురు కీలక వ్యక్తులు మరణించారు. "ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో దళాధిపతి మేజర్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు" అని కథనాలు పేర్కొంటున్నాయి. ఈయనతో పాటు రెవల్యూషనరీ గార్డులోని ఇతర టాప్ అధికారులు, ఇద్దరు అణు శాస్త్రవేత్తలూ మరణించినట్లు ఇరాన్ అధికారిక మీడియా ధ్రువీకరించింది.

ఇరాన్ కాలమానం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలుపెట్టింది. శుక్రవారం ఉదయం రెండో దశ దాడులకు పాల్పడినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. యురేనియం శుద్ధి కేంద్రంపై ఇజ్రాయెల్‌కు చెందిన జెట్లు పలుమార్లు దాడులు జరిపాయి.

ఈ ప్రాంతంలో భారీఎత్తున పొగ కమ్ముకున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఇక, నతాంజ్ ప్రాంతంలోని అణుకేంద్రం వద్ద తాజాగా మరోసారి పేలుళ్లు సంభవించినట్లు తెలుస్తోంది.

## ఇరాక్ గగనతలం మూసివేత..

ఉద్రిక్తతల దృష్ట్యా ఇరాక్ ముందుజాగ్రత్త చర్యగా తమ గగనతలాన్ని మూసివేసింది. దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను నిలిపివేసింది. అటు టెహ్రాన్‌లో అత్యయిక స్థితిని ప్రకటించారు. దాడులతో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి దాడిలో మృతి చెందినట్టు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. దీనిని ప్రభుత్వ మీడియా సంస్థ ఐఆర్ఎన్ఎన్ ధ్రువీకరించింది. ఇరాన్ టాప్ అణుశాస్త్రవేత్తలు సహా, సైన్యంలోని సీనియర్ జనరల్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐఆర్జీసీ చీఫ్ హొస్సేన్ సలామీ కూడా ఉన్నారు. ఇప్పటి వరకు వెలువడిన వివరాల ప్రకారం చనిపోయిన వాళ్లలో చీఫ్‌లతోపాటు ఖాతమ్ అల్ అన్బియా, హెడ్‌క్వార్టర్స్ చీఫ్ అలీ రషీద్, ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు అలీ షంఖాని సైతం ఉన్నారు.

## ప్రతీకారం తీర్చుకొంటాం..

ఇజ్రాయెల్ చేసిన దాడులకు తాము ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ ప్రకటించారు. టెల్అవీవ్‌కు తీవ్రమైన శిక్ష విధిస్తామన్నారు. ఇరాన్ లోని న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే ఐదు విడతలుగా దాడులు చేసింది.

## ఇరాన్ అణుకేంద్రం ధ్వంసమైంది: ఐఏఈఏ

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసమైందని ఐఏఈఏ (అంతర్జాతీయ అణుశక్తి సంస్థ) ప్రకటించింది. ఈమేరకు ఆ సంస్థ చీఫ్ గ్రోసీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "ఐఏఈఏ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన చెందుతూ.. ఇరాన్‌లో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోంది. రేడియేషన్ లీకేజీస్థాయిపై సమాచారం కోసం ఇరాన్ అధికారులను సంప్రదిస్తోంది. ఆ దేశంలో మా పరిశీలకులతో కూడా టచ్‌లో ఉన్నాం" అని పేర్కొన్నారు.

## మాకు మరో అవకాశం లేదు: ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్

తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ స్పందించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈ దాడులు ప్రారంభించినట్లు తెలిపారు. "ప్రతిచర్యకు మరో సందర్భం కోసం మేం ఎదురుచూడలేం. ఇక సమయం వచ్చింది. మాకు మరో అవకాశం లేకుండా పోయింది. మమ్మల్ని నాశనం చేయాలనుకునే వారి ముందు మేం తలవంచే ప్రసక్తే లేదు. మా అస్థిత్వాన్ని రక్షించుకునేందుకు పోరాడుతూనే ఉంటాం" అని జమీర్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే –ఇజ్రాయెల్ పూర్తిగా అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. పదివేల మంది సైనికులను సరిహద్దు వద్ద సిద్ధంగా ఉంచామన్నారు. తమపై దాడులు చేయడానికి ప్రయత్నించేవారు ఎవరైనా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.



ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించేందుకు ఇరాన్ సిద్ధం చేస్తున్న మిసైల్స్

## మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్

ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ రహస్య ఆపరేషన్లు నిర్వహించి దెబ్బతీసినట్లు తెలుస్తోంది. దీంతో ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడానికి మార్గం సులభమైంది. "ఇరాన్‌కు దేశవ్యాప్తంగా ఉన్న లాంగ్ రేంజ్ మిసైల్ స్థావరాలు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను మొస్సాద్ కోవర్ట్ ఆపరేషన్లు నిర్వహించి దెబ్బతీసినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు" అని యాక్సియోస్ రిపోర్టర్ బరాక్ రవిడ్ సీఎన్ఎన్‌కు వెల్లడించారు. ఈ ఆపరేషన్లు మొత్తం ఇరాన్ లోపలే జరిగినట్టు వెల్లడించారు. ఏదైనా యుద్ధంలో తొలుత ప్రత్యర్థి గగనతల రక్షణ వ్యవస్థలను దెబ్బతీస్తారు. వీటిని సియడ్ ఆపరేషన్లు అంటారు. సాధారణంగా డ్రోన్లు, క్షిపణులతో వీటిని నిర్వహిస్తారు. ఆ తర్వాత ఫైటర్ జెట్లను పంపి దాడులు చేస్తారు. కానీ, ఇజ్రాయెల్ మొస్సాద్‌ను పంపి ఇరాన్ ఎయిర్ డిఫెన్స్‌ను దెబ్బతీయడం గమనార్హం.

## 200 యుద్ధ విమానాలు.. 100 టార్గెట్లు..!

ఆపరేషన్ రైజింగ్ లయన్‌లో భాగంగా ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ నుంచి భారీఎత్తున ఫైటర్ జెట్ల దండు వెళ్లింది. ఈ విషయాన్ని ఐడీఎఫ్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ డెఫ్రిన్ వెల్లడించారు. ఇజ్రాయెల్ వాయుసేనలో ఫైటర్ జెట్లు, రీఫ్యూయలర్లు, నిఘావంటి వివిధ రకాలకు చెందిన 200 యుద్ధ విమానాల దండు ఇరాన్‌పైకి వెళ్లిందన్నారు. మొత్తం 100 టార్గెట్లపై ఇవి దాడులు చేసినట్లు చెప్పారు. ఇందుకోసం 330 బాంబులు, క్షిపణులను వాడినట్లు వివరించారు. దీంతో ఇరాన్ ఆర్మీ తాత్కాలిక చీఫ్ హబైబొల్లా సయ్యారిని, ఐఆర్జేసీ తాత్కాలిక చీఫ్‌గా అహ్మద్ వాహిదిని నియమించింది.

## మాకెలాంటి సంబంధం లేదు

ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు అమెరికా స్పందిస్తూ.. ఆ దాడులతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుక్రవారం

- (మిగతా వివరాలు 15లో)

# మొదలైంది.. మూడోయుద్ధం!

(14వ పేజీ తరువాయి)

ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఏకపక్షంగా చర్యలు ప్రారంభించింది. ఈ దాడుల్లో అమెరికా ప్రమేయం లేదు. ఆ ప్రాంతంలోని అమెరికన్ దళాలను రక్షించడంపైనే మా దృష్టి ఉంది. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్‌కు స్పష్టంగా ఒకటి చెప్పాలనుకుంటున్నా. అమెరికా ప్రయోజనాలనుగాని, మా సిబ్బందినిగాని లక్ష్యంగా చేసుకోకూడదు' అని రూబియో పేర్కొన్నారు.



## గుండెలపై తన్నాం: నెతన్యాహు

ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా రగులుతోంది. ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందిస్తూ.. ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించాం. ఆ దేశ అణు కార్యక్రమానికి గుండెలాంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశాం' అని శుక్రవారం విడుదల చేసిన వీడియో సందేశంలో పేర్కొన్నారు. 'మా మనుగడను సవాల్ చేసే ఇరాన్ ముప్పును తిప్పికొట్టేందుకు చేపట్టిన సైనిక చర్య ఇది. ముప్పును పూర్తిగా తొలగించేంతవరకు చాలా రోజుల పాటు ఆపరేషన్ కొనసాగుతుంది. ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామంటూ కొన్ని దశాబ్దాలుగా టెహ్రాన్ బహిరంగంగానే సవాల్ చేస్తోంది. అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకునేందుకు ఆ దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇటీవలి కాలంలో ఇరాన్ అధిక మొత్తంలో శుద్ధిచేసిన యురేనియంను ఉత్పత్తి చేసింది. దాంతో 9 అణుబాంబులు తయారు చేయొచ్చు" అని నెతన్యాహు వెల్లడించారు. "గత కొన్ని నెలలుగా ఇరాన్ మరింత దూకుడు చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడా దేశాన్ని ఆపకపోతే.. అతి తక్కువ సమయంలోనే అణ్వాయుధాలను తయారు చేస్తుంది. అది ఇజ్రాయెల్‌కు పెను ప్రమాదంగా పరిణమిస్తుంది. నాజీ హెూలోకాస్ట్ నుంచి మేం పాఠాలు నేర్చుకున్నాం. మరోసారి మేం బాధితులుగా మిగలాలనుకోవట్లేదు. అందుకే వారి బెదిరింపులకు ప్రతిచర్య చేపట్టాం. నంతాజ్‌లోని అణుశుద్ధి కేంద్రాన్ని లక్ష్యం చేసుకున్నాం. అణ్వాయుధ అభివృద్ధికి పనిచేస్తున్న అగ్ర శాస్త్రవేత్తలనూ లక్ష్యం చేసుకున్నాం. టెహ్రాన్ బాలిస్టిక్ క్షిపణి ప్రోగ్రాముకు కేంద్రమైన ప్రాంతాన్నీ ధ్వంసం చేశాం" అని ఇజ్రాయెల్ ప్రధాని స్పష్టం చేశారు. తమ పోరాటం ఇరాన్ నియంతృత్వ పాలనేపైనే గానీ.. ప్రజలపై కాదని వెల్లడించారు.

## ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి: ట్రంప్



దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని, పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్పష్టం చేశారు. దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చా. యూఎస్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ఎన్నిసార్లు సూచించినా.. టెహ్రాన్ అంగీకరించలేదు. ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోంది. అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద



ఇజ్రాయెల్ రివీల్ చేసిన
ఇరాన్ సీక్రెట్ అండర్‌గ్రౌండ్ డ్రోన్ బేస్

ఉన్నాయి. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసు. ఇరాన్ ఇప్పటికీ వినకపోతే.. తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుంది' అని హెచ్చరించారు. 'మారణహెూమం మరింత దారుణంగా మారడానికి కొంత సమయం పడుతుందని.. పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలి. నేను చెప్పినట్టు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవు' అని పేర్కొన్నారు.

## దాడులు ముందే తెలుసు

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల విషయం తమకు ముందే తెలుసని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అయితే, ఈ దాడుల్లో తమ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. ఓ వార్తా సంస్థతో ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదని స్పష్టంచేశారు. ఇరాన్ ఏదైనా ప్రతీకార దాడులకు పాల్పడితే దాన్ని ఎదుర్కొనేందుకు తమ సెంట్రల్ కమాండ్ సిద్ధంగా ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అందులో భాగంగా ఇజ్రాయెల్‌నూ కాపాడేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇజ్రాయెల్ దాడులకు ముందు ట్రంప్ చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఇరాన్ అణు సమస్యను దౌత్యపరమైన మార్గాలతో పరిష్కరించుకునేందుకు మేం కట్టుబడి ఉన్నాం. దీనిపై చర్చలు జరపాలని అధికారులను ఆదేశించాను. అది గొప్ప దేశమే కావొచ్చు. కానీ, వారు ముందుగా అణ్వాయుధాలను కలిగిఉండాలనే ఆశను వదులుకోవాలి' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

## భారత్ అడ్వైజరీ జారీ

ఇరాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు దిగిన నేపథ్యంలో.. రెండు దేశాల్లో నివసిస్తున్న భారత పౌరులను ఉద్దేశించి అక్కడి మన ఎంబసీలు అడ్వైజరీలు జారీ చేశాయి. "ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులు, భారత సంతతి అంతా అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించండి. ఎప్పటికప్పుడు ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి సమాచారం తెలుసుకోండి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండండి" అని ఇరాన్, ఇజ్రాయెల్‌లోని భారత దౌత్య కార్యాలయాలు తమ అడ్వైజరీలో పేర్కొన్నాయి.

## దాడులు ఖండించిన సౌదీ..

కాగా.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడాన్ని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. 'ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇవి ఆ దేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతను బలహీనపరుస్తాయి. టెల్‌అవీవ్ దాడులకు దిగి అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించింది' అని సౌదీ ఓ ప్రకటనలో పేర్కొంది.



ఇజ్రాయెల్ దాడుల్లో ధ్వంసమైన ఇరాన్
భవనాలు



ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌ను
చుటుముట్టిన పొగమేఘాలు





## దౌత్యమార్గం ఉత్తమం

ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన దాడులపై భారత్ స్పందిస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. దౌత్యమార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఇరుదేశాలకు సూచించింది. భారత విదేశాంగ శాఖ శుక్రవారం ఈమేరకు ప్రకటన విడుదల చేస్తూ.. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య నెలకొన్న పరిస్థితులపై న్యూఢిల్లీ ఆందోళన వ్యక్తంచేసింది. అణు కర్మాగారాలే లక్ష్యంగా జరిగిన దాడులు సహా అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నామని పేర్కొంది. ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా చూసుకోవాలని ఇరుదేశాలను కోరింది. దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. ఇరాన్– ఇజ్రాయెల్‌తో తమకు సన్నిహితమైన సంబంధాలు ఉన్నాయని, సమస్యను పరిష్కరించుకునేందుకు తాము మద్దతిస్తామని ఈసందర్భంగా న్యూఢిల్లీ పేర్కొంది.



ఇజ్రాయెల్ ముందస్తు దాడుల్లో ఇరాన్ మిలటరీ చీఫ్ మహ్మద్ బాఘేరీ, ఐఆర్జీసీ అధిపతి మేజర్ జనరల్ హుస్సేన్ సలామీ మృతిచెందినట్టు వార్తలు అందుతున్నాయి..



టెల్ అవీవ్‌కు తీవ్రమైన శిక్ష తప్పదని హెచ్చరిస్తున్న ఇరాన్ సుప్రీం లీడర్


చైతన్య రథం
సినిమా
శనివారం 14 జూన్ 2025 16



# ఆ వెలితి తీరిపోయింది

'8 వసంతాలు' సినిమా తనకు చాలా సంతృప్తినిచ్చిందని నటి అనంతిక అంటోంది. మంచి సినిమాలు చేస్తున్నా నటిగా తనలో ఏదో అసంతృప్తి ఉండేదని, అది '8 వసంతాలు'తో తొలగిపోయిందని ఆమె చెప్పింది. అనంతిక ప్రధాన పాత్రలో తెరకెక్కిన '8 వసంతాలు' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర, నటి అనంతిక సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు.

# 2 గంటల్లో ఏడు ప్రాజక్టులు..



తన డైలీ లైఫ్ స్టైల్‌ను తెలియజేస్తూ తరచూ బ్లాగ్‌లో పోస్టులు పెడుతుంటారు అగ్రనటుడు అమితాబ్ బచ్చన్. తాజాగా ఆయన తన వర్క్ లైఫ్ గురించి పోస్ట్ పెట్టారు. సుమారు 2 గంటల్లోనే తాను చాలా వర్క్ చేశానన్నారు. వర్క్‌లో తన స్పీడ్ చూసి ఒక దర్శకుడు చమత్కరించాడన్నారు. ఇంత స్పీడ్‌గా వర్క్ చేయడం కరెక్ట్ కాదని దర్శకుడు తనతో చెప్పారని పేర్కొన్నారు. "పని చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది. కేవలం రెండు గంటల్లో ఐదు సినిమాలు, రెండు ఫొటోషూట్ల కోసం వర్క్ చేశా. అవన్నీ కూడా ఒక వాణిజ్య ప్రకటన కోసమే అయినప్పటికీ ఇంత త్వరగా వాటిని పూర్తి చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది. వర్క్ నా స్పీడ్ చూసి దర్శకుడు, సిబ్బంది షాకయ్యారు. పని చేసే విధానాన్ని నేను పాడుచేస్తున్నానంటూ ఆయన చమత్కరించారు. కానీ, నాకు మాత్రం ఇలా వర్క్ చేయడం చాలా సంతోషంగా అనిపించింది. సినిమాపైనే ఆధారపడే ఎంతోమంది కార్మికులను దృష్టిలో ఉంచుకుని వారి కోసమే నేను వరుస వర్క్స్ చేస్తున్నా" అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. తాను కెరీర్ ప్రారంభించిన నాటినుంచి ఇప్పటివరకూ సినీ ప్రపంచంలో తాను ఎన్నో మార్పులు చూశానని రాసుకొచ్చారు. 82 ఏళ్ల వయసులోనూ ఆయన వరుసగా ప్రాజెక్టులు చేయడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బ్లో అప్

సయీ మంజ్రేకర్

# దీపికా డిమాండ్‌లో తప్పేముంది?

బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణె తన డిమాండ్ల కారణంగా ఓ భారీ ప్రాజెక్టును వదులుకోవాల్సి వచ్చిందనే వార్త సోషల్ మీడియాలో వైరలైన విషయం తెలిసిందే. వర్కింగ్ అవర్స్, భారీ పారితోషికం డిమాండ్ చేశారని, అందువల్లే ఆమెను చిత్రబృందం తొలగించిందని ప్రచారం జరిగింది. తాజాగా బాలీవుడ్ దర్శకుడు కబీర్ ఖాన్ ఈ విషయాలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "నేను 500మంది సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాను. సినీరంగంలోని వారికి కూడా సొంత జీవితాలుంటాయి. వారి ఆరోగ్యం కూడా ముఖ్యమే. వర్కింగ్ అవర్స్ విషయంలో దీపికా డిమాండ్ న్యాయమే.

బాలీవుడ్ స్టార్ హీరోలు అమీర్ ఖాన్, అక్షయ్ కుమార్లు కూడా 8 గంటల షిఫ్ట్‌నే పని చేస్తారు. దీపికా విషయంలో ఇది ఎందుకు తప్పుగా పరిగణిస్తున్నారో అర్థం కావడం లేదు. దీన్ని నిరాకరించడానికి దర్శకులకు సరైన కారణం ఉండాలి. సినిమా రంగంలో ఉన్నవారు షూటింగ్‌ల కోసం వారి వ్యక్తిగత జీవితాలను త్యాగం చేయాలనే విషయాన్ని నేను అంగీకరించను. నేనెప్పుడూ 12 గంటలకు మించి షూటింగ్ చేయలేదు. అలాగే, ఆదివారాల్లోనూ చిత్రీకరణ చేయను" అని చెప్పారు.

ఇక దీపికా రూ.25 కోట్లు డిమాండ్ చేయడంపై కబీరాఖాన్ తన అభిప్రాయాన్ని తెలిపారు. ప్రేక్షకాదరణ ఉన్న నటీనటులు ఎవరైనా తగిన పారితోషికానికి అర్హులేనన్నారు. వ్యక్తులను చూసి కాకుండా వారికి ఉన్న స్టార్డమ్ చూసి రెమ్యూనరేషన్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దీపికా ప్రాజెక్టులపై వస్తోన్న వార్తల గురించి ఆమె స్పందించకపోయినప్పటికీ బాలీవుడ్ తారలు ప్రత్యక్షంగా పరోక్షంగా.. వేదికపై, ఇంటర్వ్యూల్లోనూ దీని గురించి మాట్లాడుతున్నారు.



# లీకుల బెడదలో రాజాసాబ్

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్'. జూన్ 16న సినిమా టీజర్‌విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీకయ్యాయి.దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామ మని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్'పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించింది. టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు సమాచారం. ఈ ఈవెంట్లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# తప్పుగా అర్థం చేసుకున్నారు...

క్యాస్టింగ్ కౌచ్‌ను ఉద్దేశించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంత మంది తప్పుగా అర్థం చేసుకున్నారని 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పు పట్టలేదన్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తం క్యాస్టింగ్ కౌచ్ ఉంటుందని నేను చెప్పలేదు. ఆ పరిశ్రమలో నాకు ఎదురైన సంఘటనలను గురించి మాత్రమే చెప్పా. నా వ్యాఖ్యల చుట్టూ అనవసర రాద్ధాంతం జరిగింది. మహిళలకు ప్రతి పరిశ్రమలో ఇలాంటి సందర్భాలు ఎదురవుతూనే ఉంటాయి. నా వ్యాఖ్యలను ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో తెలియడం లేదు. నన్ను ఇబ్బంది పెట్టిన వ్యక్తి ఒక చిన్నస్థాయి క్యాస్టింగ్ ఏజెంట్ లేదా నిర్మాత అయి ఉండొచ్చు. అంతేకానీ, ఆ పరిశ్రమ మొత్తాన్ని నిందించడం నా ఉద్దేశం కాదు" అని ఆమె స్పష్టతనిచ్చారు.

2015లో విడుదలైన 'నువ్వు నేను ఒకటవుదాం' అనే తెలుగు సినిమా కోసం ఫాతిమా వర్క్ చేశారు. ఈ సినిమా తర్వాత ఆమె 'దంగల్'లో భాగమై గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దక్షిణాదిలో వర్క్ చేయడంపై మాట్లాడారు. ఈ పరిశ్రమలో తనకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టారు. "దక్షిణాదిలో సినిమాలు చేస్తున్న రోజుల్లో ఒక క్యాస్టింగ్ ఏజెంట్ నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా? అని అడిగాడు. అతడి మాటల్లోని ద్వంద్వార్థం మొదట నాకు అర్థం కాలేదు. పాత్ర కోసం ఎంతయినా కష్టపడతానని చెప్పా. కానీ, ఆ వ్యక్తి మాత్రం అదే మాటను పదేపదే అడిగాడు. దాంతో అతడి మాటల్లోని అర్థాన్ని గ్రహించా. హైదరాబాద్‌లో మరో సంఘటనను ఎదుర్కొన్నాను. అక్కడ కొంతమంది నిర్మాతలు హీరోయిన్‌తో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓపెన్‌గా మాట్లాడుతుంటారు" అని ఆమె చెప్పారు.



# ప్రీరిలీజ్ డేటిచ్చిన కుబేర



ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర. రష్మిక కథానాయిక. నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో శుక్రవారం 'కుబేర ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావించిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. కాగా, తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జూన్ 15 (ఆదివారం) సాయంత్రం నిర్వహించనున్నట్టు తాజాగా ప్రకటించింది. ముందు అనుకున్నట్టే హైదరాబాద్‌లోనే కార్యక్రమం జరగనుంది. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. "ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయి" అని పుస్కూర్ రామ్మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర 20న విడుదల కానుంది.

